

18వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు 12


## నిరుపేదలకు వరం
# కల్యాణలక్ష్మి పథకం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కల్యాణలక్ష్మి నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలిచిందని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ ఎం.ఆర్.ఓ. కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ మండలం కార్పోరేటర్లు ముద్దం నర్సింహా యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మహేశ్వరీ శ్రీహరి, ఎం.ఆర్.ఓ. వై.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారుగా 42 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లి ఖర్చుల నిమిత్తం కేసీఆర్ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి విదంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల కొరకు ప్రవేశపెట్టిన పథకం అని, ప్రస్తుత ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ తో పాటు తులం బంగారంన్ని ఇస్తామని హామీ ఇచ్చినందుకు చాల సంతోషకరమని కానీ ఇంత వరకు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. అలాగే చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇచ్చేవిదంగా కలెక్టర్, ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు
# ప్రశాంతంగా జరిగేలా చూడాలి



### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ కోఠి మహిళా యూనివర్సిటీ కళాశాల పరీక్ష కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోనికి వెళ్లె ముందు కలెక్టర్ తన సెల్‌ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అదజేశారు. పోలీసులు తనిఖీ చేసిన అనంతరం కలెక్టర్ పరీక్ష కేంద్రంలోనిక వెళ్ళి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా త్రాగునీరు,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని,సెల్‌ఫోన్‌ను అనుమతించవద్దని ,ఏలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా చూడాలనిన ఆయన ఆదేశించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలు సెప్టెంబరు,20,21,22,28,29వ తేదిల్లో నిర్వహిస్తున్నట్లు,శుక్రవారం ఉదయం నిర్వహించిన పేపర్-1 ఏస్సేపరీక్షకు 707 అభ్యర్థుల్లో 3 మూడు పరీక్ష కేంద్రాల్లో 674 మంది అభ్యర్థులు హాజరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు, డా. ఎం. సునీత ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఆదర్శం
# మహమ్మద్ ప్రవక్త

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి, మేజర్ న్యూస్: మహమ్మద్ ప్రవక్త సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మౌలాలి చౌరస్తా (786 హోటల్) వద్ద వివిధ మసీదు కమిటీల ఆధ్వర్యంలోనూ, అదే విధంగా అంబేద్కర్ విగ్రహం సమీపంలో మైనారిటీ నేత రయూసుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మిలాద్ ఉన్ నబీ వేడుక'కు ఆయన హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, నిర్వాహకులు రయూసుద్దీన్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్‌లు మిగతా 2లో

## కృష్ణ,గోదావరి ప్రాజెక్టులపై
# జలమండలి ఎండి సమీక్ష

- నీటి నాణ్యత, క్లోరినేషన్, క్లీనింగ్ ఆటోమేషన్‌పై నూతన యాప్‌ను రూపొందించాలి
- నీటి శుద్ధి కేంద్రాలలో రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలి

హైదరాబాద్ మేజర్‌న్యూస్ః (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న కృష్ణా, గోదావరి ప్రాజెక్టులపై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాల యంలో ట్రాన్స్ మిషన్ , క్యూఏటీ వింగ్స్ అధికారులతో శుక్రవారం సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ట్రాన్స్ మిషన్, ట్రీట్ మెంట్ ప్లాంట్స్, వాటర్ క్వాలిటీ, క్లోరినేషన్ వివరాలపై ఎండీ అశోక్ రెడ్డి కూలంకషంగా చర్చించారు. ట్రాన్స్ మిషన్ లైన్లు, నిర్వహణ, వాల్వ్ లీకేజీలు, ఆకస్మికంగా ఏర్పడే పైపులైన్ లీకేజీల పునరుద్ధరణ, చెల్లించిన వ్యయం మొత్తం తదితర వివరాలను ఆన్ లైన్ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. మిగతా 2లో



## కృష్ణ,గోదావరి ప్రాజెక్టులపై

# జలమండలి ఎండి సమీక్ష

**మొదటి పేజి తరువాయి :** పంపుహౌజ్ ల మోటార్లు పంపు చేసే క్వాంటిటీకి సంబంధించిన లాగ్ బుక్ లు, పంపుల రిపేర్లు, నిర్వహణ పూర్తి వివరాల రికార్డులు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. నీటి శుద్ధి కేంద్రాల్లో జరిగే శుద్ధి ప్రక్రియలో ఎప్పటికప్పుడు నీటి నాణ్యత, క్లోరినేషన్, క్లీనింగ్ తదితర వాటిని ఆటోమేషన్ చేసే విషయాల్ని పరిశీలించాలన్నారు. ఈ వివరాలన్నీ.. ఒక యాప్ లో నమోదు చేసేలా నూతన అప్లికేషన్ ను రూపొందించాలని ఐటీ అధికారుల్ని ఆదేశించారు. నీటిశుద్ధి కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది హాజరు, వారికి చెల్లించే వేతనాలకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే పంపింగ్ కు సంబంధించిన మోటార్ల పవర్ బిల్లు తగ్గించుకోవడానికి అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నీటిశుద్ధి కేంద్రాల్లో రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ప్రాంగణంలో సీసీ కెమెరాలను అమర్చి పర్యవేక్షించాలని తెలిపారు. గత పదేళ్ల నుంచి గోదావరి ప్రాజెక్టులో వర్షాకాలంలో ఎల్లంపల్లి నుంచి నీరు ఎత్తిపోసే సమయంలో వరద నీరు, టర్బిడిటీకి సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని చెప్పారు. తద్వారా భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి సులువు అవుతుందన్నారు. ఈ సమీక్షలో టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ట్రాన్స్ మిషన్ సర్కిల్ సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

## గాంధీ జయంతికోసం బాపూఘాట్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్టోబరు,2 తేదిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు అన్ని హంగులతో ఘనంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గాంధీ జయంతికోసం చేపట్టవల్సిన ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టరు ఈ.వెంకటచారితోకల్సి కలెక్టర్ పాల్గొని శాఖలవారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకలను అన్ని శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా ఏర్పాట్లను చేపట్టాలని ఆయన ఆదేశించారు. రిసెప్షన్,బాపూ సమాధి,సెంట్రల్ హాల్‌లో శ్రద్ధాంజలి కార్యక్రమం,గాంధీ విగ్రహంవద్ద ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ప్రొటోకాల్‌ను తప్పక పాటించాలని, గ్యాలరీలు,బ్యారికేట్లు ఏర్పాటు చేయాలని, ఘాట్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు,వైట్ వాష్ చేపట్టాలని, రోడ్లకు సత్వరమే మరమ్మతులు చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలనుంచి తెలుగు,ఇంగ్లీషు,ఉర్దూ మీడియం విద్యార్థులు వస్తారని వారికి అరటి పండ్లు, నీరు,బటర్ మిల్క్‌ను అందించాలన్నారు. కార్యక్రమం ముగిసేవరకు విద్యుత్ ఉండాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని,పూలద్వారా సుందరీకరణ చేయుటలో ఏక్కడకడా రాజీ పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ కె. సతాను,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధాకృష్ణ, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్,డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య, విద్యుత్,ఆర్. అండ్ బి.,పోలీస్, ఇతర శాకల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమయ పాలనను పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : డా.జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరోగ్య వైద్య సిబ్బంది అందరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలనను పాటించి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. వెంకటి అన్నారు. శుక్రవారం ఆయన ప్రత్యేకంగా రసూల్‌పురాలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను,చంద్రబాబునగర్‌లోని బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది విధుల నిర్వహణ,సమయ పాలన,ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు ,ఔషధ నిల్వలు,ల్యాబ్‌ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు,రికార్డులు,రిపోర్టులు పరిశీలించి సమీక్షించారు. స్వయంగా ఆయన రోగులను పరీక్షించి,ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను పాటించాలని,తాగునీటి సౌకర్యం కల్పించాలని,రోగులకు వసతి ,మర్యాదగా మెలుగుతూ దోమలద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ల, నెలవారి సమీక్ష సమావేశంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, బస్తీ దవాఖానాల్లో ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న గర్భిణీ స్త్రీల నమోదు,పరీక్షలు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,సంక్రమణ,అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి మార్గదర్శనం చేసినారు. తమ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను,బస్తీ దవాఖానాలను విధిగా సందర్శించి,ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. జయమాలిని,ప్రోగామ్ ఆఫీసర్లు డా. రుక్మారెడ్డి,డా. ఆశ్రిత,కార్యాలయ పరిపాలనాధికారి సునీల్‌కుమార్,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,డిప్యూటీ డెమోలు,డి.పి.వో. సంతోష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వేమూరి గణేష్ 4వ వర్ధంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఓల్డ్ ఆల్వాల్ లోని భవాని నాగర్ లో వేమూరి గణేష్ 4వ వర్ధంతి ని శుక్రా వారం వారి కుటుంబ సభ్యులు ఘనముగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హిమాయత్ నగర్ గౌడ సంఘం వాసతిగృాహం అధ్యక్షులు చక్రధర్ గౌడ్ హాజరై నివాళులర్పించారు. ఆయనకు నివాళులు అర్పించినవారిలో కుటుంబ సభ్యులు ఆయన సతీమణి గీతా రాని, కుమారుడు వేమూరి సాయిరామ్ గౌడ్, లు ఉన్నారు అనంతరం ఆయన పేరున ఉచిత వైద్య చికిత్స శిభిరం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ గౌడ సంఘం సభ్యులు, ఆంజనేయ గౌడ్, మాలకేష్ గౌడ్, రాములు గౌడ్, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..డాక్టర్ ఎఎస్ రావు 110వ జయంతి సంధర్భంగా శుక్రవారంఎఎస్ రావునగర్ లోని ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎఎస్ రావు ఎలక్ట్రానిక్స్ రంగాన్ని ఎంత గానో అభివృాఎద్ధి పరిచి ఈసీఐఎల్ కంపెనిని స్థాపించిన మహానీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్తరామారావు,డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## మానవాళికి ఆదర్శం

# మహమ్మద్ ప్రవక్త

**మొదటి పేజి తరువాయి :** ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..మహమ్మద్ ప్రవక్త కారణజన్ముడని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడిస్తే, మీ జీవితం అంత సంతోషంగా గడుస్తుందని తెలిపారు. సహనం, ఓపిక, శాంతి, ధర్మం లాంటివి ఆచరిస్తూ నిరాడంబర జీవితం ఎవరైతే గడుపుతారో వారు భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రులు అవుతారని చెప్పారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగలో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మునావర్ సుల్తానీ , జలీల్ నూరీ, బషీర్, బీఆర్ఎస్ నేతలు బాయ్, బద్దంపరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, ఇబ్రహీం, గౌలీకర్ శైలేందర్, నవాబ్ , గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు

–హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులు చదువుకుంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చుఅని సమాజంలో మంచి గుర్తింపు రావాలంటే విద్యారంగంవైపు పయనించాలని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం మహరాజ్‌గంజ్‌లో శ్రీసావిత్ర కన్న ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈసందర్భంగా పాఠశాల డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ కట్ట మల్లేశంను హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాఘవేందర్,దేవర రాజేశ్వర్,సి.వెంకటరమణ, వివేకానంద,సి.రాఘవేందర్, విజయానంద్,సోమేశ్వర్ గుప్తా, రమేష్ గుప్తాక్యాతం రాధాకృష్ణ ,సూర్యకాంత్, వేణుగోపాల్,హరి తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్ ఇన్స్‌పెక్టర్‌ని కలిసిన మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్ వర్మను, సెక్టార్ ఎస్ఐ సాయినాథ్‌రెడ్డిని మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం నేతలు శుక్రవారం కలిసారు. ఈ సందర్భంగా సీఐకి, ఎస్ఐకి వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ తమ కాలనీలో గస్తీ (పెట్రోలింగ్)ని మరింత పెంచాలని కోరారు. దీనికి వారు స్పందిస్తూ తప్పకుండా పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తామని, శాంతి భద్రతల విషయంలో కాలనీ వాసులు, సంక్షేమ సంఘం నేతలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఇన్స్‌పెక్టర్ ను, ఎస్ఐని కలిసిన వారిలో మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ కమిటీ సభ్యులు తదితరులున్నారు.



## సర్వసభ్య సమావేశం

అలై బలై ఫౌండేషన్ సర్వసభ్యసమావేశం రాంనగర్‌లో జరిగింది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మి సమావేశానికి అధ్యక్షత వహించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అక్టోబర్13న అలైబలై ఘనంగా నిర్వహించనున్నట్లు సమావేశం తీర్మానించింది.

# గీతమ్ ఎన్‌సీసీ యూనిట్‌ను తనిఖీ చేసిన కమాండర్





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని ఎన్సీసీ యూనిట్ ను నిజామాబాద్ లో 33 (తెలంగాణ) బెటాలియన్ ప్రధాన కార్యాలయ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన వెంట 33 (తెలంగాణ) బెటాలియన్, సంగారెడ్డి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ సిరియాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.మధుసూదనరావు కూడా ఉన్నారు. తనిఖీ సందర్భంగా, కల్నల్ సునీల్ అబ్రహం గీతం ఎన్సీసీ క్యాడెట్లతో ముఖాముఖి చర్చించడంతో పాటు,వారి అత్యుత్తమ పనితీరు ను ప్రశంసించారు. ఉన్నత ప్రమాణాలను చేరుకోవడానికి స్థిరమైన శిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సామాజిక సేవకు మాత్రమే కాకుండా దేశ నిర్మాణంలో కూడా ఇరోధికంగా సహకరిస్తున్న ఎన్సీసీ ప్రయోజనాలను సహ-పాఠ్య కార్యకలాపంగా ఆయన అభివర్ణించారు. ఎన్ సీసీ సర్టిఫికేట్ కలిగి ఉండడం వల్ల విద్యార్థి బయోడేటా విలువ గణనీయంగా పెరుగుతుందని ,ఉద్యోగ అవకాశాలను 30 శాతం పెంచుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో వెయిటేజిని అందజేస్తుందని క్యాడెట్లకు కల్నల్ వివరించారు. సాయుధ దళాలలో ప్రత్యేక ప్రవేశ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని,మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్సీసీ క్యాడెట్లకు పోలీసు ఉద్యోగాలలో ఐదు శాతం వెయిటేజీని మంజూరు చేస్తున్నట్టు కల్నల్ సునీల్ వెల్లడించారు. ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ శిబిరాలలో పాల్గొనడానికి ఎంపికైన పలువురు గీతం ఎన్ సీసీ క్యాడెట్లను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు .మహిత కొండూరి యువత మార్పిడి కార్యక్రమం -2024-25కు ఎంపికై నేపాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు.అబ్దుల్ హదీ పరీక్, నికేత్ సుందరాశెట్టి, మహితా కొండూరి, శిఖా సింగ్ రాథోడ్ లు సర్వీస్ సెలక్షన్ బోర్డ్ శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఎస్.రిత్విక, కె. కీర్తలు లక్షద్వీప్, కాకినాడలలో నిర్వహించనున్న ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపికయ్యారు. ముకుల్ అస్సాంలోని స్పెషల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్ కు ఎంపికయ్యాడు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే వారి తుది విడిత ఎంపిక చేయడం కోసం నిజామాబాద్ నిర్వహించనున్న క్యాంపుకు గోవిందు లిఖిత, ధరణికోట జీశాంతిక, శౌర్య కొండపల్లి ఎంపికయ్యారు. తొలుత, కల్నల్ సునీల్ అబ్రహంను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీసిస్ఎస్ఆర్ వర్మ, ఎన్సీసీ అధికారి ఎస్. అజయ్ కుమార్ లు స్వాగతించి, సత్కరించారు.

## ఉప్పల్ భాగాయత్‌లో 20న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఉప్పల్ భగాయత్ లోని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో ఆదివారం, 22 వ తేదీన, నిర్వహిస్తున్నట్టు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ తెలిపింది. 22 న ఉదయం 7 గంటలకు గణపతి పూజ, అఖండ ప్రతిష్ట, కలశ స్థాపనతో ఈ యజ్ఞం ప్రారంబమవుతుందని తెలిపారు. అనంతరం ధ్వజారోహణం, విశ్వకర్మ భగవానుడికి అభిషేకం, పల్లకి సేవ ఉంటుంది. ఈ సందర్భంగా విశ్వకర్మ కళాకారులచే రూపొందిన హస్తకళా ప్రదర్శన ఉంటుందని, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని మహోత్సవ కమిటీ తెలిపింది. ఈ యజ్ఞానికి రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి, కేంద్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఆచారి, రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, దాసోజు శ్రవణ్, ఉపేంద్ర చారి, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణఆత్మగౌరవ భవనం చైర్మన్ లాలుకోట వెంకటా చారి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందర్ తదితర ప్రముఖులందరూ పాల్గొంటారని విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ తెలియచేసింది. విశ్వకర్మ యజ్ఞ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి రవి ప్రశాంత్, ఉపాధ్యక్షులు అన్నదాన కర్త చొప్పదండి రామకృష్ణ, కోశాధికారి మహేశ్వరం సూర్య ప్రకాష్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరు రాఘవా చారీ లు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సమాజం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమిటీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## బాల మేధావులతో బాలల సాంస్కృతికోత్సవం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు త్వరలో హైదరాబాదులో బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చు. వివిధ అంశాల్లో పోటీలు,సృజనాత్మక రచన అధ్యయన శిబిరాలు జరుగుతాయి.వివిధ రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న బాల మేధావులు తమ అనుభవాలు పంచుకుని తోటి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తారు.పోటీలు రెండు రకాలుగా జరుగుతాయి. ఒకటి:విద్యార్థులు తమ గ్రామాల నుంచే రాసి పోటికి పంపవచ్చు.రెండు పేజీలకు మించకుండా కథ, 20 పంక్తులకు మించకుండా ఏదేని అంశంపై వచన కవిత, ఐదు పద్యాలకు మించకుండా పద్య కవితా పోటీకి రాసి పంపవచ్చు. చిత్రలేఖనం గీసి పంపవచ్చు.చిరునామా: తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు, ఆబిడ్స్, హైదరాబాద్.1రెండు: ఉత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పోటీలుంటాయి.ముఖ్యంగా మేకప్ లేకుండా ఏకపాత్రాభినయ పోటీ, దేశభక్తి, లలిత గీతాలాపన పోటీ,వ్యాసరచన, వక్తృత్వం, పుస్తక సమీక్ష పోటీ లు ఉంటాయి.విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారు.ఆరు నుంచి పదవ తరగతి లోపు చదువుతున్న బాల బాలికలు 9 6 0 3 7 2 7 2 3 4 వాట్సాప్ నెంబర్ కు తమ పేరు,తరగతి,పాఠశాల, ఊరి పేరు ఇతర వివరాలను పంపాలి. ప్రతినిధులుగా పాల్గొనేవారు, పోటీల్లో పాల్గొనేవారు అక్టోబర్ 10వ తేదీలోగా వేరువేరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య ఒక ప్రకటనలో కోరారు.

# లచ్చిరెడ్డి తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీలో చేరిన స్టేట్ ఎంప్లాయీస్ స్పౌజ్ ఫోరం



★టీజి ఎంప్లాయిస్ జెఎసితో జతకట్టిన ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులు
★తెలంగాణ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ఎజెండాగా
★ భారీగా తరలివచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న లచ్చిరెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ స్పౌజ్ ఫోరం చేరుతున్నట్టు తెలియజేసింది. లచ్చిరెడ్డి నాయకత్వంపై ఉన్న పూర్తి విశ్వాసం,ఆయన క్రియాశీల కార్యదక్షత తెలంగాణ ఉద్యోగ వర్గానికి మార్గనిర్దేశం చేయనుంది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ మాత్రమే సరైన వేదిక అని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పౌజ్ ఫోరం నాయకులు తెలియజేశారు. దంపతులైన ఉద్యోగుల హక్కుల కోసం..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల్లో వేలాదిమంది దంపతులు ఉన్నారు. భర్త ఒక చోట పనిచేస్తుండగా, భార్య మరొక చోట విధుల్లో ఉన్నారు. దంపతులుగా ఉన్న ఉద్యోగుల హక్కులు, వాటి పరిరక్షణ, ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ దంపతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డికి వివరించారు.అన్ని విషయాలను సావధానంగా విన్న ఆయన సానుకూలంగా స్పందించారు. దంపతులైన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సత్వర పరిష్కారానికి తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ వేదిక ద్వారా తనవంతు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్పౌజ్ ఫోరం సభ్యులు చైర్మన్ లచ్చిరెడ్డిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, చంద్రకంటి శశిధర్, తెలంగాణ స్పౌజ్ ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.వివేక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, రాష్ట్ర కోఆర్డినేటర్ సోమయ్య నరేష్, విజయలక్ష్మి, వనజ, షహనాజ్‌లతో పాటు పలు జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచితంగా ఫోటోగ్రఫీ వర్క్‌షాప్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రవీంద్రభారతి ఆడిటోరియం, సైఫాబాద్, హైదరాబాద్ నందు ఈనెల 23,ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు భాషా, సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సాలార్ జంగ్ మ్యూజియం , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ , భారతప్రభుత్వం మరియు సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యములో 'ఫోటోగ్రఫీ పై ఉచితంగా వర్కుషాప్ నిర్వహించబడుతుంది.ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృత్తిగా స్వీకరించేవారికి ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్, లలో అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ . ఈ ఫోటోగ్రఫీ వర్కుషాప్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ మరియు గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్‌గా ఎదిగి, వృత్తిగా స్వీకరించేవారికి ఉపాధి కూడా ఈ వర్కుషాప్ ఉపయోగపడుతుందని సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ మెరుగు చంద్ర శేఖర్ తెలిపారు .ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.వెబ్సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు https://sapindia.org/free-workshops లింక్ ద్వారా చేసుకోగలరనీ అన్నారు.

# గాయత్రీనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీ సీనియర్ సిటిజన్ భవనంలో జరిగిన సీనియర్ సిటిజన్‌ల సమావేశంలో సీనియర్ సిటిజన్ ఫోరంను ఎన్నుకున్నారు. 2 సంవత్సరాల కాలపరిమితి (2024-2026) కొరకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సభ్యులు ఆమోదించిన ప్రకారం ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ సిటిజన్ ఫోరానికి అధ్యక్షులుగా కె. సూరిబాబు, ఉపాధ్యక్షులుగా జి.వి. గణేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆకుతోట విఠల్‌గుప్త, జాయింట్ సెక్రెటరీగా కె .జి. వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చిన్నా పాములేటి, చీఫ్ అడ్వయిజర్‌గా టి.వి.ఎస్. రాజు, లీగల్ అడ్వయిజర్‌గా హన్మంతరావు, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్‌రావు, ఓ. నాగేశ్వర్‌రావు, యలమర్తి వరప్రసాద్, ఆదిశేషుబాబు, పద్మావతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వ్యవహరించాలని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి, పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి భేటి

- సచివాలయంలో శనివారం ఉదయం 11గంటలకు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు రెవెన్యూ శాఖను, ఉద్యోగులను గత ప్రభుత్వం చీమలను చూసినట్టుగా చూసింది. అనేక రకాలుగా బద్నాం కూడా చేసింది. చివరకు రెవెన్యూ శాఖకే ఉనికినే దెబ్బ తీస్తూ అస్తిత్వాన్నే కోల్పోయేలా చేసింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ ఉద్యోగుల సమస్యలతో పాటు రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి జరుగుతుంది. అందులో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉదయం 11గంటలకు (21.9.24) రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో భేటి కానున్నారు. సచివాలయంలో మంత్రి, ఉద్యోగ సంఘాల నాయకులు భేటి కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

# హెచ్‌సియూలో గురజాడ జయంతోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : నవయుగ వైతాళికుడు, ఆధునిక సాహిత్యానికి వెలుగుబాట వేసిన గొప్ప కవి గురజాడ వేంకట అప్పారావు 163వ జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యం శుక్రవారం 'గురజాడ అప్పారావు జయంత్యో త్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షు లు ఆచార్య పిల్లలమర్రి. రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రప టానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆచార్య రాములు మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి గురజాడ చేసిన యోగదానం ఎంతో గొప్పదన్నారు. గురజాడ పుట్టిపెరిగిన ప్రదేశాలు, విద్యాభ్యాసం వంటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం గోనానాయక్, ఆచార్య డి. విజయ లక్ష్మి, ఆచార్య పీ వారిజా రాణి, త్రివేణి, భూక్యా తిరుపతి, భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఎఎస్ రావు జయంతి వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..డాక్టర్ ఎఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృాఎద్ధికి కృాఎషి చేసిన సేవలు చిరస్మరణీయమని శాస్త్రవేత్తలు రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి,నాగేశ్వర్ రావులు అన్నారు. శుక్రవారం డాక్టర్ ఎఎస్ రావునగర్ హోమ్ జె పంక్షన్ హాలులో ఎఎస్ రావునగర్ హౌసింగ్ సోసైటీ అధ్వర్యంలో,ఈసీఐఎల్ రిటైర్డ్ ఉద్యోగి వులుసు భాస్కరరావు అధ్యక్షతన ఎఎస్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామచంద్రయ్య మాట్లాడుతూ స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో భారత అణు రియాక్టర్లను నియంత్రించు వ్యవస్థలను అభివృాఎద్ధి చేయుటకు కాస్మిక్ కిరణాలను అధ్యయనం చేసిన శాస్త్రవేత్త ఎఎస్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ హౌస కన్ స్ట్రక్షన్ సోసైటీ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యక్షులు నాగయ్య,కార్యదర్శి సోమయ్య, సంయుక్త కార్యదర్శి బసవేశ్వరరావు, కోశాధికారి దామెదర్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు రామలక్ష్మి, రంజన, మాలత్కర్, సుబ్బారావు,రాజమల్లు,విజయ్ కుమార్,రామ్మూర్తి,టీ శ్రీనివాస్,ఎఎస్ రావునగర్ కాలనీ వాసులు పాల్గోన్నారు.

## కౌకూరులో 89లక్షల వ్యయంతో చేపడుతున్న పార్క్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : రాజీవ్ గృాఎహకల్ప, కౌకూరులో 89 లక్షల వ్యయం తో చేపడుతున్న అభివృాఎద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ మాట్లాడుతూ ద్విజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, పెండింగు లో ఉన్న అభివృాఎద్ధి పనులను పూర్తి చేసేందుకు కృాఎషి చేస్తున్నామన్నారు. పార్క్ లో స్లైడ్స్, మెర్రీ గో రౌండ్స్, స్వింగ్స్ వంటి పిల్లలకు ఆట పరికరాలు, యువత కోసం ఓపెన్ జిమ్ పరికరాలు, పార్క్ చుట్టూ వాకింగ్ ట్రాక్ వంటి ఆటల సామగ్రి కోసం 89 లక్షల వ్యయంతో పనులు మంజూరయ్యాయని తెలిపారు. సీనియర్ సిటిజన్ల కోసం మల్టీపర్పస్ కోర్టు, బాస్కెట్బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్ కోర్ట్, సీటింగ్ కోసం బెంచ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

రాజీవ్ గృాఎహకల్ప లో లబ్దిదారులకు మహా లక్ష్మి గ్యాస్ సబ్సిడీ ధ్రువపత్రాలను అందించిన మైనం పల్లి. శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారు రాజీవ్ గృాఎహ కల్ప వద్ద వాటర్ బోర్డు జంక్షన్ పనులవురోగతిని ఓవర్హెడ్ ట్యాంక్ను శుక్రవారం సందర్శించారు, అక్కడ నివాసితులందరికీ నేరుగా ఆయా బ్లాకులకు తాగునీరు సరఫరా చేయబడుతుందని , ప్రస్తుతం నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయబడుతోంది అని, మాజీ ఎమ్ ఎల్ ఎ., మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు అన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు మహాలక్ష్మి పెద్దకం గ్యాస్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీ శైలం యాదవ్,మల్లికార్జున్, జీహెచ్ఎంసీ అధికారులు, డీసీ శ్రీనివాస్రెడ్డి, ఇంజినీరింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, అల్వాల్ సర్కిల్లోని క్యాడర్, భరత్ నగర్, ఆర్జికె కాలనీలకు చెందిన రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బొటానికల్ గార్డెన్ బోటింగ్ పాండ్‌లో చేపలు వదిలిన అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి





మాదాపూర్,మేజర్ న్యూస్ : పార్కుల్లోని చెరువులు, కుంటలలో చేపలు వదలడం ద్వారా ఎన్నో రకాల పక్షులు ఆయా పరిసరాల్లో ఆవాసాలను ఏర్పరుచుకోవడంతో జీవవైవిధ్యం పెంపొందుతుం దని తెలంగాణ అటవీ అభివృాఎద్ధి సంస్థ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీ చంద్రశేఖర్రెడ్డి అన్నారు. శుక్రవారం కొండాపూర్ లోని బొటానికల్ గార్డెన్ లోని బోటింగ్ పాండ్, నైట్ సఫారీ చెరువు, పాలపిట్ల సైక్లింగ్ పార్కు చెరువు, ఫారెస్ట్ ట్రెక్ పార్కులోని పెద్ద చెరువు, చిన్న చెరువులలో చేప పిల్లలను వదిలినట్లు ఆయన తెలిపారు. పార్కులలోని చెరువులు, కుంటలలో చేప పిల్లలను వదలడం ద్వారా అక్కడికి వచ్చే ఎన్నో రకాల పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీవ వైవిధ్యం పెంపొందుతుందన్నారు. గతంలో సైతం ఆయా చెరువులలో చేప పిల్లలను విడిచిపెట్టడం ద్వారా ఎన్నో రకాల పక్షులు ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటవీ అభివృాఎద్ధి సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ జీ: స్కైలాబ్, ప్లాంటేషన్ మేనేజర్ వేమి రెడ్డి లక్ష్మారెడ్డి, ఎస్ఆర్ సామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : రెండేళ్ల క్రితం జగద్గిరిగుట్ట రాజీవ్ గృాఎహకల్పలోని రెండవ అంతస్తులు సెంట్రింగ్ కూలీ త్రిపాల్ నాయక్ పని చేస్తుండగా పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ తగలడంతో శరీరం పాక్షికంగా కాలడంతో గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితుడిని ఆదుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల బాధితుడికి విద్యుత్ శాఖ నుంచి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం మంజూరు కాగా శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు త్రిపాల్ నాయక్ కు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, విద్యుత్ శాఖ అధికారులు చెక్కును అందజేశారు.

## మేల్కోటి పార్క్ అభివృద్ధిపై హెచ్ఎండిఏ కమిషనర్‌కు వినతి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్ఎండిఏ కమిషనర్, ఐఏఎస్ సర్పరాజ్ హైమద్ ను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం కార్యాలయంలో కలిశారు. డివిజన్లోని మేల్కోటి పార్కులో చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనుల పై వినతి పత్రాన్ని అందజేశారు. పార్కు దగ్గరలో ఉన్న 300 గజాల స్థలాన్ని డివిజన్ వార్డ్ ఆఫీసు కొరకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్ అన్ని విషయాలను పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

## కబ్జాదారులు ఆక్రమించిన పబ్లిక్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, మర్రి రాజ శేఖర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ :ఆల్వాల్ సర్కిల్ వెంకటారం డివిజన్ లోని బ్యాంకు కాలనీ కీ చెందిన పార్క్ స్థలాన్ని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆక్రమించిన విషయం కాలనీ వాసులు మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దృాఎష్టికి తీసుకు రావడం తో ఆయన శుక్ర వారం ఆల్వాల్ తహసీల్దార్ తో కలసి పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ఎమ్ ఎల్. ఎ., మాట్లాడుతూ ఎలాంటి కబ్జాలను సాహించేది లేదని, అధికారులు ఈ విషయం లో ద్రుష్టి సారించి కబ్జాలను తొలగించి, ఆక్రమణ దారులపై చట్టపరంగా శిక్షందుకు అన్ని చర్యలు చేపట్టాలని, ఎమ్ ఆర్. ఓ ఈ విషయంలో తాగు విచారణ జరిపి భాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. కార్యక్రమం లో చక్రధర్, లక్ష్మి నారాయణ, చిన్నపుడు రెడ్డి, అనిల్, జనార్ధన్ బ్రదర్స్, నాయకులు డోలి రమేష్, గిరిధర్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్సిఐ కాలేజీలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిన సిబ్బంది

## ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో పాల్గొన్న ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి .రామేశ్వర్ రావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణకు చెట్లు తోడ్పడాయని, అమెజాన్ అడవుల్లోని చెట్లు ప్రపంచ ప్రజలు వదులుతున్న టన్నుల కొద్దీ కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకుని ప్రపంచంలోని 20 శాతం మంది ప్రజలకు ఆక్సిజెన్ అందిస్తున్నాయని, అందుకే అమెజాన్ అడవులను లంగ్స్ ఆఫ్ ది ఎర్త్ అంటారని, చెట్లు భూమిమీద నివసించే ప్రతి ప్రాణికి అవసరమని, చెట్లు పెంచాల్సిన అవసరం ప్రతి మనిషి అలవాటు చేసుకోవాలని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు.ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచారంలో భాగంగా భారత ప్రభుత్వ రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా సిబ్బంది కాలేజ్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. చెట్లు మానవులకు బాగా అసరపడతాయనంటూ, గాలి, నీడ, పళ్ళు, కూరగాయలు అన్నీ చెట్ల ద్వారానే లభిస్తాయని, కాలుష్యం నుండి కాపాడటంతో పాటుగా చెట్ల వలన వర్షాలు, పాడిపంటలు సమృా ఎద్ధిగా లబిస్తాయన్నారు. కన్నతల్లి పేరుమీద ఒక చెట్టు నాటడం మనుషుల్లో సమానత్వం భావనకు చిహ్నమని, చెట్లకు కులమత భావనలుండవని సృా ఎష్టి లోని ప్రతి ప్రాణి బతకడానికి గాలిని అందించ డమే చెట్ల పని రామేశ్వర్ రావు అన్నారు.కాలేజీలో నిర్మించిన నూతన కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా మొక్కలు నాటడం వలన భవిష్యత్తులో ఇక్కడ చెట్లు పెరిగి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని కాలేజ్ చీఫ్ ఎస్. లక్ష్మికాంత రావు అన్నారు. కన్న తల్లి పేరుమీద నాటిన మొక్కలు రాబోయే కాలంలో కన్నతల్లి లాగానే సేవలు అందిస్తాయని సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్స్ కె.జె. అమరనాథ్, డాక్టర్ కృాఎష్ణ ప్రసాద రావు, అనిత అగర్వాల్, యు. విద్యాసాగర్, ఎం. రాజశేఖర రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, జి. నరేష్, డి. శ్రీధర్ బాబు, ఎం.బి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సి.హెచ్ తిలక్, శ్వేతా, ఎం. సునీత సమన్వయ కర్తలుగా వ్యవహరించారు

# రోడ్డు భద్రతపై సికింద్రాబాద్‌లోని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులకు అవగాహన

- జి. శంకర్ రాజు రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం
- ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించండి





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్ మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి విశ్వ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం సికింద్రాబాద్ లోని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రాజు మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల 2024లో ఇప్పటి వరకు 2,97,000 కేసులు బుక్ అవ్వగా ఒక వ్యక్తి మరణించగా, 128 మంది గాయపడ్డారు, గతేడాది ఎనిమిది మంది మరణిం చగా, 150 మంది గాయపడ్డారని తెలిపారు. మోటార్ వెహికల్ చట్ట ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119/177 మరియు 184 ప్రకారం శిక్షార్హమైనది లేదా ఎఫ్ ఐ ఆర్ 281 బిఎన్ఎస్ కింద ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా లేదా రెండూ విధిస్తారు. స్పెషల్ డ్రైవ్ సమయంలో, చాలా మంది ఏదో ఒక అత్యవసర పరిస్థితిలో మెడికల్ ఎమర్జెన్సీలకు హాజరుకావాలని అంటున్నారు. అత్యవసర పరిస్థితుల సాకుతో కొంత దూరం తప్పించుకోవడానికి, వారు రాంగ్ సైడ్ డ్రైవింగ్లో మునిగిపోతారు, ఇది వారి ప్రాణాలకు మరియు ఇతర వాహనదారులు లేదా పాదచారుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని అభ్యర్థించారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ప్రమాదం. వాహనాలకు భీమా తప్పనిసరిగా చేయించాలి. ఇట్టి కార్యక్రమములో సుమారు 50 మంది ఐసీఐసీఐ ఉద్యోగులు, బ్రాంచ్ మేనేజర్ బైసాని కిషోర్ బాబు , అడ్మిన్ శ్రీవాత్సవ్ మరియు హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్ సాగర్, అబ్దుల్ మాజిద్ హెచ్ జి అధికారి టి టి ఐ బేగంపేట పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్

# మహాసభలు విజయవంతం చేయండి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మహాసభలను డ్రైవర్లు, రవాణా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. అశోక్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. జంగయ్యలతో బి. వెంకటేశం మాట్లాడారు. రాష్ట్రంలోని మొత్తం అన్ని జిల్లాలనుండి దాదావు 3000 మంది ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొంటారని, మొదటి రోజు కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీ, భహిరంగ సభ ఉంటుందని, అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభమౌతుందని, ఈ ప్రారంభ సభను సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఏఐటీయూసీ జాతీయ నాయకులూ వి.ఎస్.బోస్, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంత్ రావు, సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా లు విశిష్ట అతిథిలుగా పాల్గొంటారని వెల్లడించారు. రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్ల జారీ, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీల పెంపు, మహా లక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవడం వంటి డిమాండ్లపై మరియు ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం వంటి ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ఈ రెండురోజుల మహాసభలలో చేర్చించి, పలు తీర్మానాలను ప్రవేశ పెడుతామని బి. వెంకటేశం తెలిపారు.

## సీఎం సహాయనిధికి ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ రూ.5 లక్షల విరాళం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరదల్లో నష్టపోయిన ప్రజల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీష నర్స్ అసోసియేషన్ రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు ఆయనకు రూ.5 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో టీటీపీఏ అధ్యక్షుడు కె.నర్సింగా రావు, కార్యదర్శి పి.గోపాల్, కోశాధికారి కె.హుస్సేన్ వల్లి, సీనియర్ సభ్యుడు ఎం.దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజశ్రేయస్సు కోసం పరితపించిన మహమ్మద్ ప్రవక్త : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమాజశ్రేయస్సు కోసం పరితపించిన మహమ్మద్ ప్రవక్త జయంతిని ముస్లింలు మిలాద్-ఉన-నబీ పండుగగా జరువుకుంటారని కొలన్ హన్మంత్ రెడ్డిఅన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో ఈద్ మిలాద్ ఉన్నా నబీ పండుగ సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మస్జీద్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు రాధా కృాఎష్ణ, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అన్వర్, షేక్ ఖయూం పాషా, జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్ధూమ్ సబ్, సమద్, ఘనీ పాషా, ఇర్ఫాన్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్-బకింగ్ వ్యూయర్‌షిప్‌ను సాధించిన బిగ్ బాస్ తెలుగు సీజన్ 8




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్టార్ మా, డిస్నీ+ హాట్‌స్టార్‌లలో 1 సెప్టెంబర్ 2024 నుండి ప్రసారమవుతున్న ఎండెమోల్‌షైన్ ఇండియా యొక్క బిగ్ బాస్ తెలుగు సీజన్ 8, దాని తొలి వారంలో రికార్డ్ బ్రేకింగ్ వ్యూయర్‌షిప్‌ను సాధించింది. సూపర్‌స్టార్ నాగార్జున వరుసగా ఆరవ సారి హోస్ట్‌గా తిరిగి రావడంతో, ప్రీమియర్ ఎపిసోడ్ ఆకట్టుకునే 18.9 టీవీఆర్ (హైదరాబాద్)ను సంపాదించి, రికార్డ్-బకింగ్ హిట్‌గా సీజన్ స్థానాన్ని పదిలం చేసుకుంది. మొదటి వారంలో, ఈ షో విశేషమైన 5.9 బిలియన్ నిమిషాల వీక్షణను చూసింది, ఇది బిగ్ బాస్ తెలుగు చరిత్రలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. ఈ ప్రారంభం యొక్క అఖండ విజయంపై ఎండెమోల్‌షైన్ ఇండియా, ఈవీపీ హెడ్ కంటెంట్, తెలుగు - కన్నడ, తబస్సుమ్ జలీబ్ మాట్లాడుతూ బిగ్ బాస్ తెలుగు సీజన్ 8కి అద్భుతమైన స్పందన రావడంతో మేము సంతోషంగా ఉన్నాము. ఈ సంఖ్యలు తమ విజయం పట్ల చాలానే చెబుతాయి. తెలుగు మాట్లాడే మార్కెట్‌లలోని ప్రేక్షకులతో ఈ ఫార్మాట్‌కు ఉన్న లోతైన అనుబంధానికి ఇవి నిదర్శనం. నాగ్ సర్ యొక్క ఆకర్షణ, షో యొక్క డైనమిక్ ఫార్మాట్, ఊహాతీత మలుపులను కలిగి ఉండటం వంటి అంశాలు వీక్షకులను ఆకట్టుకోవడం తో పాటుగా ఇప్పటి వరకూ మా అత్యంత విజయవంతమైన సీజన్ ఓపెనింగ్ గా కొనసాగుతోంది అని అన్నారు. ఎండెమోల్‌షైన్ ఇండియా, స్టార్ మా మరియు డిస్నీ హాట్‌స్టార్‌ల మధ్య కొనసాగుతున్న భాగస్వామ్యంతో, ఈ సీజన్, వారం తరువాత వారం అసాధారణ వినోదాన్ని అందజేస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ప్రతి ఒక్కటి దాని ప్రత్యేక అభిమానుల సంఖ్య మరియు ప్రాంతీయ ఆకర్షణతో, ప్రతి సంవత్సరం కొత్త మైలురాళ్లను సాధిస్తోంది.

# జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్‌కు శ్రీకారం

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం అమలుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం 14 విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది (రెగ్యులర్, ఔట్ సోర్సింగ్) ముఖాన్ని సంబంధిత మొబైల్ బేస్డ్ యాప్ లో ఐటి విభాగం వారు క్యాప్చర్ చేసి నమోదు చేశారు. ఇది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై పనిచేస్తుంది. 39 విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరుకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ కు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అడ్వర్టైజ్మెంట్ అండ్ పబ్లిసిటీ, ఆడిట్ / అకౌంట్స్ సెక్షన్, సిపిఆర్ఓ సెక్షన్, ఎలక్షన్ బ్రాంచ్, ఎస్టేట్ ఆఫీస్, ఫైనాన్స్ అకౌంట్స్ సెక్షన్, జనరల్ టాక్సేషన్, లేబర్ వెల్ఫేర్ సెక్షన్, ల్యాండ్ ఎక్విజేషన్, లీగల్ సెక్షన్ అండ్ మున్సిపల్ కోర్ట్, సెక్రెటరీ సెక్షన్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ కమిషనర్ ఆఫీస్, వెటర్నరీ, విజిలెన్స్ సెక్షన్ ల అధికారులు, సిబ్బంది ముఖాన్ని క్యాప్చర్ చేయడం జరిగింది. ఈ నెల 21న శనివారం చీఫ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్, ఈఈ ఐపిపి –, ఎలక్ట్రికల్ డివిజన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ (మెయింటెనెన్స్), ఇన్ఫర్మేషన్



టెక్నాలజీ, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం–, , , ఎస్ ఈ హౌసింగ్ , ఎస్ ఇ ప్రాజెక్ట్స్, ఎస్ ఈ ౖౖా , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, సౌత్ ప్రాజెక్టు డివిజన్ , , , సూపరింటెండింగ్ ఇంజనీర్ డిజైన్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీస్ , వెస్ట్ ప్రాజెక్టు డివిజన్ విభాగాల అధికారులు, సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ యాప్ లో ఫోటో క్యాప్చర్ చేయడం జరుగుతుంది. సోమవారం 23వ తేదీన మిగతా విభాగాల వారి ఫోటో క్యాప్చర్ చేయనున్నారు. చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ అండ్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, హెల్త్ సెక్షన్, ఫుడ్ సేఫ్టీ వింగ్, హాస్పిటల్స్ అండ్ డిస్పెన్సరీస్ డిస్పెన్సరీస్, లైసెన్స్ సెక్షన్, ప్రివెన్షన్ ఆఫ్ మలేరియా,యాంటీ మస్కిటో స్కీం , స్పోర్ట్స్, టౌన్ ప్లానింగ్, ట్రాన్స్పోర్ట్, అర్బన్ బయోడైవర్సిటీ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగాల అధికారులు, సిబ్బంది ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ కు నమోదు జరుగనుంది. ఇప్పటికే జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టంను ఏప్రిల్, 2024 నుండి అమలు చేస్తున్నారు. దీంతో పారదర్శక, కచ్చితత్వంతో కూడిన హాజరు నమోదవుతుంది. దీనిలో ఉద్యోగి కార్యాలయానికి వచ్చిన సమయం, కార్యాలయం నుండి వెళ్లిన సమయాలతో సహా నమోదవుతుంది. అందుకోసం రెండు గేట్ల ప్రవేశ ద్వారాల వద్ద క్యాప్చర్ చేసే కెమెరాలు కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు ఏర్పాటు చేసారు. అమర్చిన కెమెరా లో ఫోటో క్యాప్చర్ చేసి ఎంప్లాయ్ ఐడి నెంబర్ అటెండెన్స్ సమయం నమోదు అవుతుంది. గతంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఉద్యోగుల హాజరు పరిస్థితి నీ మెరుగుపర్చేందుకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పరిస్థితిని మెరుగు పరచడానికి కమీషనర్ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం ను అమలు చేయుటకు నిర్ణయించి అమలుకు శ్రీకారం చుట్టారు.

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం

- సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా
- మేళాకు అనూహ్య స్పందన

ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాదర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేవిధంగా హుందాతనానికి, అందానికి పెట్టింది పేరైన చేనేత వస్త్రాలను ఆదరించడం ద్వారా చేనేత కార్మికులకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. చేనేత వస్త్రాలను దరించడం ద్వారా నేతన్నలకు భరోసా కల్పించినట్లు ఉంటుందన్నారు. మణికొండ షిర్డి సాయినగర్‌లోని సుందర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కు వస్త్ర ప్రియుల నుంచి అనూహ్య స్పందన వస్తుంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన చేనేత వస్త్రాలు, బ్రాండెడ్ దస్తులు, దేశంలోని వివిధ ప్రాంతాల కళాకారుల చేత తయారు చేయబడిన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు మేళాలో వినియోగదారుల మన్ననలు పొందుతున్నాయి. మేళాకు విశేషంగా హాజరవుతున్న వస్త్ర ప్రియులతో ఎగ్జిబిషన్ సందడిగా మారింది. ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైనరీ శారీస్, లెనిన్‌శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : సిఐటియు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా నియమితులైన కమిషనర్ సౌజన్యని శుక్రవారం సిఐటియు యూనియన్ నాయకులు కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమ చేసే తత్వం నిబద్ధతతో కార్పొరేషన్కు అంకితభావంతో సేవచేసి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు సాధించామన్నారు. కార్మికులకు పనిచేసే పని ప్రదేశాల్లో భద్రత కల్పించడంలో, వారు పారిశుద్ధ్య సేవలకు వినియోగించే వస్తువులను అందించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. చెత్తను సేకరించే ట్రాక్టర్లు డీజిల్ సమస్యతో పనిలో లేవన్నారు. శ్రమించిన కార్మికులకు వేతనాలు పలుమార్లు వివిధ తేదీల్లో నెలాఖరు వరకు అకౌంట్లో వేయటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. అదేవిధంగా నెలకు నాలుగు వారాంతపు సెలవులు అమలు చేయకపోవడం కార్మికుల హక్కుల ఉల్లంఘన అన్నారు. కార్మికుల పట్ల అధికారుల సూపర్వైజర్ల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. అనంతరం కమిషనర్ సౌజన్య స్పందిస్తూ కార్మికులు ఉద్యోగులు అందరు కలిసి కార్పొరేషన్ అభివృఎద్ధి కోసం కృఎషి చేయాలనీ, కార్మికుల సమస్యలు వేతనాలు సెలవులు అదేవిధంగా పని ప్రదేశాల్లో భద్రత, పనిముట్లు అందించే దానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని కమిషనర్ సౌజన్య హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్ఎంసి అధ్యక్షులు జీ వెంకటరాజం, కార్యదర్శి ఎన్ ఎల్లమ్మ, ఉపాధ్యక్షులు పి పెంటయ్య, నరసింహ, సత్యనారాయణ, చిన్న నరసింహ, మనీ పిట్టల లక్ష్మి, అలివేలు, సుగుణమ్మ, యాదమ్మ, చెన్నయ్య, వెంకన్న, రమేష్, నాగ శేషు, యాదయ్య, మహిపాల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో మురుగు నీరు సమస్య పరిష్కరించాలని కాలనీవాసులతో కలిసి జలమండలి అధికారిని కలిసిన ఎమ్ఎల్ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి

ఆల్వాల్, మేజర్ న్యూస్ : అవాక్ సర్కిల్, మచ్చబోల్లారం డివిజన్ లోని ఏడు కాలనీల కు సంబంధించి మురుగునిరు బయటికి వెళ్లేందుకు దారి లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ విషయాన్ని కాలనీ వాసులు మాలకాజ్గిరి ఎమ్ ఎల్ ఎ., మర్రి రాజ శేఖర్ రెడ్డి కీ విన్నవించడం తో సమస్యను పరిష్కరించాలని జలమండలి ఎమ్. డి. అశోకరెడ్డి నీ శుక్రవారం కాలనీ వాసులు, కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలసి చర్చించారు. ఈ సందర్భంగా ఏడు కలనిలకు సంబందించిన మురుగునిరు బయటికి వెళ్లే మార్గం లేకపోవడం తో మురునిరంత ఒకే చోట నిలువ ఉండటం తో దోమలు వృఎద్ధి చెంది కలనివాసులు వ్యాధుల భారిన ఓదే ప్ర మాదం ఉందని అశోక్ రెడ్డి కీ వివరించారు. నూతనంగా నల్ల కనెక్షన్ లు ఇవ్వాలని మధ్యతరగతి ప్రజలు నివసించే ఈ కాలనిలలోమురుగునిరు బయటికి వెళ్లేందుకు దారి లేదు కానీ బహుళ అంతస్తుల భవన నిర్మానాలకు మాత్రం ఫిజిబిలిటీ అనుమతులను ఇవ్వడం పట్ల మర్రి అసహనం వ్యక్తం చేశారు.



సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జలమండలి అధికారినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సినీయర్ నాయకులు బద్దం పరుశరామ్ రామ్ రెడ్డి, జి. కె. హన్మంతా రావు, మధు సుధన్ రెడ్డి, డోలి రమేష్, మేకల రాము యాదవ్, ప్రశాంత్ రెడ్డి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్ఎల్ఎ మర్రి రాజ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్‌లు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ తహసీల్దార్ కార్యక్రమంలో లబ్దిదారులకు శుక్రవారం కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను స్థానిక కార్పొరేటర్ లు ఆల్వాల్ డివిజన్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా కిషోర్, తహసీల్దార్ లతో కలసి మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి,చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్దించిన తర్వాత ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమైనది బడుగు బలహీన వర్గాల్లోపేదింటి ఆడపిల్లకు పెళ్ళికి ఆర్థికసాయం అందించి ఆడుకొని వారి బ్రతుకుల్లో వెలుగులు నింపాలానే సదుద్దేశం తో చేపట్టిన కళ్యాణ లక్ష్మి, ముస్లిం మైనారైటిలకు శాది ముబారక్ పేరుతోఆర్థిక సహాయం అందించి అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్ర శేఖర్ రావు దని అన్నారు. ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నందున ధన్యవాదాలు తెలువుతున్నానన్నారు. తెలంగాణ ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నేపథ్యం లో ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాల్లో కళ్యాణ లక్ష్మి పథకం లో ఆర్థిక సహాయం తో పాటు తులం బంగారం కూడా ఇస్తామని ప్రకటించినందున ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. రమ్య, నాయకుకు డోకి రమేష్, ఢిల్లీ పరమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శరణం గురి, యాదగిరి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, జావిడ్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం నిర్వహాకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పోరేటర్లు కొత్త రామారావు,గుండారవు శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక నాయకులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..డాక్టర్ ఎఎస్ రావు110వజయంతి సందర్బంగా శుక్రవారం ఎఎస్ రావునగర్ గ్రౌండ్ వద్ద ఉన్న ఎఎస్ రావు విగ్రహానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ సతీష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది రాములు యాదవ్ నాయకులు శివానంద్,గోబేరు రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# మౌలాలిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

## మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





మౌలాలి, మేజర్ న్యూస్ : మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం రాత్ర మౌలాలిలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకలో ఆయన పాల్గొన్నారు. మౌలాలి దర్గా ఛిల్లా వద్ద కాంగ్రెస్ నేత హబీబుద్దీన్, మౌలాలి అంబేద్కర్ విగ్రహం సమీపంలో మైనారిటీ నేత రయూసు ద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకకు మైనంపల్లి హన్మంతరావు హజరైనారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ముస్లింలను కలిసి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..మహ్మద్ ప్రవక్త బోధనలుస్ఫూర్తిదాయకమని అన్నారు.మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా, శాంతియుత వాతా వరణం లో మతసామరస్యత ప్రతిబింబించే లా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వాహకులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్ , మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్,మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఫరూక్ అలీ, మైనారిటీ నాయకులు మజర్, షకిల్, ఫైజల్ తో పాటు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లిలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ శుక్రవారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని చెప్పారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.అనంతరం గోపనపల్లి వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్,సురేష్,రంగస్వామి,మురుగ, రాజు,పల్లవు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులైన స్థానికులకు మాత్రమే కేటాయించాలి : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండలంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ లు పేద ప్రజల కేటాయించగా స్థానిక కోటా కింద మంజూరు చేయడానికి ఖాళీగా ఉంచిన 134 ప్లాట్లు అలాగే దుండిగల్ మండలం డి.పోచంపల్లి నందు డబుల్ బెడ్ రూమ్ లు 176 ప్లాట్లు స్థానిక కోట కింద మంజూరు చేయడానికి ఉంచినవి తక్షణమే వీటిని అర్హులైన స్థానికులకు మాత్రమే కేటాయించాలని శుక్రవారం ఆకుల సతీష్ కలెక్టర్, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల కోసం ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం జరిగింది. ఈ పథకంలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు 2500 ప్లాట్ల అదేవిధంగా దుండిగల్ డిపోచంపల్లి నందు మూడు వేల పైచిలుకు డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు నిర్మాణం జరగడమే కాకుండా గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. కానీ రాజేంద్రనగర్ (రంగారెడ్డి జిల్లా) రెవెన్యూ డివిజనల్ అధికారి డిపోచంపల్లి, బాచుపల్లి నందు 310 ప్లాట్ లని స్థానికులకు కేటాయించకుండా రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇవ్వడం కోసం క్షేత్రస్థాయి పర్యటనకు రావడంపై తాము తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల డబుల్ బెడ్ రూమ్ ల నందు లోకల్ కోట కింద కొన్ని ప్లాట్లను కేటాయించి లాటరీ తీసి వారికి కేటాయిoచిన విధంగానే దుండిగల్ మండలం నందు డిపోచంపల్లి బాచుపల్లి మండలంలో స్థానిక కోటా కింద ఇల్లు కేటాయించడానికి ఉంచిన వాటిని తక్షణమే స్థానికంగా డబుల్ బెడ్ రూమ్ లో కోసం అప్లై చేసుకున్న వారిలో నుంచి లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసి స్థానికులకే 310 మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవరావు, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింట కల్యాణ కాంతులు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న పథకాలు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ అని, ఈ పథకాల ద్వారా పేదింట కల్యాణ కాంతులు వెలుగొందుతున్నాయని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి ఎం.ఆర్.ఓ. కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లి మండలం కార్పోరేటర్లు సబేహ గౌసుద్దీన్ , జూపల్లి సత్యనారాయణ, శిరీష బాబురావు, ఎమ్మార్వో స్వామి ఆధ్వర్యంలో 210 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో కల్యాణ కాంతులు విరజిమ్ముతున్నాయని, ఆడబిడ్డల పెండ్లికి పేదరికం అడ్డు కాకూడదన్న ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎన్నో కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆల్వాల్‌లో పెట్రేగిపోతున్న కబ్జా రాయుళ్లు

- రాత్రికి రాత్రే రోడ్డును ఆక్రమించి అడ్డంగా గోడ నిర్మాణం
- చట్టాన్ని రక్షించే వారే భక్షకులుగా మారిన వేల...పోలీసులను ఆశ్రయించిన భాధితులు
- ఆల్వాల్ హిల్స్‌లో గజం స్థలం లక్షల్లో



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఖాబ్జా దారులకు కాదేది అనర్హం, స్మశానాలు, రోడ్లు, చెరువులు, కుంటలు, నాలాలు ఇలా అన్నింటిని చెర పడుతున్న ఖాబ్జాదారులు. అయితే చట్టానికి ప్రతినిధిగా, ప్రజా సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఓ నాయకుడు కలసి భూమిని అక్రమంగా ఆక్రాణించుకున్న విషయం ఆల్వాల్ రెవెన్యూ మండల పరిధిలో వెలుగు చూసింది. భాధితుడు వెల్లడించిన వివరాల ప్రకాశ్రం అల్వల్ హిల్స్ లో ఉన్న తమ స్థలాన్ని ప్రజా ప్రతినిధి, ఓ అధికారి అక్రమంగా సుమారు 425 చదరవు గజాలా స్థలంలో ఉన్న రోడ్ఢును అక్రమంగా ఆక్రమించుకొని అడ్డంగా గోడ కట్టి మూసివేయడం తో నాలుగు రోజులుగా స్థానికంగా ఉన్న వారు నిత్యావసర సరుకులను తెచ్చుకోవాలన్న ఇబ్బందులను ఎదురుకుతున్నారని,సెక్యూరిటీ సిబ్బంది నలుగురిని బంధించి ఆ నాలుగు రోజులు సెలవులు కావడం తో గోడను నిర్మించడం తో ఇబ్బందులను ఎదురుకుతున్నామని, బయటికి వెళ్లాలంటే ప్రక్కవారి ప్లాట్లలో నుండి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని స్థలం యజమాని తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.కబ్జాకు పాల్పడిన వారు పైడాకుల అశోక్ అనే రాజకీయ ప్రముఖుడు కాగానే మరొకరు కరీంనగర్ సి. ఐ., శాదుల్ల బాబాలు ఉన్నారని తెలిపారు. ఇక్కడ గజం స్థలం లక్షలో పలుకుతుంది.కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి రోడ్డుగా తేల్చి చెప్పినా కూడా ఖాబ్జా చెయ్యడం చాలా ఆశ్చర్యంగా ఉండన్నారు. రూడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను వెంటనే తొలగించి న్యాయం చేయాలని అధికాలను కోరారు. ఈ విషయం లో కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్ లకు పిర్యాదు చేయడం జరిగిందనారు.

## భగవంతుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభగవంతుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని మదర్ థెరిస్సా ఛారిటబుల సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆకాంక్షించారు. గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని కాలనీలలో అత్యంత వైభవంగా జరగడం సంతోషదాయకమన్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం వైదేహినగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో రైసింగ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద చివరి రోజు జరిగిన స్వామి వారి లడ్డూ వేలం పాట కార్యక్రమానికి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలం పాటలో 69 వేలకు స్వామి వారి లడ్డూను దక్కించుకున్న చిన్న రామారావుకు లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యువత ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని రైసింగ్ యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముద్దం రామచంద్రగౌడ్, ముద్దం వెంకటేష్‌గౌడ్, రామారావు, అనిల్, జయంత్ చారి, అలివేలు, భాగ్యమ్మ, విజయల, తులసి, స్వాతి, స్వప్న, ప్రశాంత్, చైతన్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కెపిహెచ్‌బి కల్చరల్ అసోసియేషన్ హల్ చల్

**● వినాయక మండపం వద్ద ప్రముఖుల పూజలు ● సాంప్రదాయ బద్ధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ● హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు ● ప్రచారాన్ని విశ్వ వ్యాప్తం చేసిన పిడికిటి గోపాల్ చౌదరి**







కె.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: కె.పి.హెచ్.బి.కాలనీలో కల్చరల్ అసోసియేషన్ హల్చల్ చేస్తుంది. కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ స్థాపించిన శేరి సతీష్ రెడ్డి, రాజేష్ శంకర్ గౌడ్ లు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కె.పి.హెచ్.బి. కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో వినాయక మండపం ఏర్పాటు వినాయక పర్వ దినోత్సవం రోజున వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ ల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యు లు శేరి మమత సతీష్ రెడ్డి సారధ్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస రావు కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, కూకట్ పల్లి సీఐ ముత్తు, కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వరావు లు గణనాథుని పూజలు నిర్వహించారు. ఈ 14 రోజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు నిర్వహించారు. సాయంత్రం వేళలో ప్రతిరోజు సాంస్కృ‌ఎతిక కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్దన లభించింది. భరతనాట్యం, కూచిపూడి, జానపద కళ రంగాన్ని ప్రోత్సహించే విధంగా కొనసాగిన కార్యక్రమాలు నిర్వహించారు. నాటకాలు ప్రదర్శించి సాంస్కృ‌ఎతిక వైభవాన్ని చాటడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, రాజేష్ శంకర్ గౌడ్ లు మాట్లాడుతూ కాలనీలో సంస్కృ ఎతిక వైభవాన్ని పెంపొందించే విధంగా భక్తిశ్రద్ధలతో గణనాథానికి పూజలు నిర్వహించి, సస్కృ‌ఎతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీ కార్యక్రమాలు జరుగుతున్నాయని శనివారం జరగబోయే నిమజ్జన కార్యక్రమానికి బందోబస్తు సహాయ సహకారాలు అందించాలని కోరారు. 14 రోజులపాటు మాఆహ్వానాన్ని గౌరవించి పూజకు విచ్చేసిన అతిథులకు హృ‌ఎదయపూర్వక కృ‌ఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర. డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్. వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి. కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ సంజీవరావు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత రత్న మేకల్ మైకేల్. బి బ్లాక్ అధ్యక్షురాలు ర్శ్మి. రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడికిడి గోపాల్ చౌదరి, లక్ష్మీనారాయణ, బిజెపి లక్ష్మి, సుభాష్, కళ్యాణ్, మణీ, బాబు, రామకృ‌ఎష్ణా రెడ్డి, మోహిస్, శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రచారం విశ్వవ్యాప్తం చేసిన పిడికిటి**



కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద పూజా కార్యక్రమాలు, పలు సంస్కృ‌ఎతి కార్యక్రమా లను ప్రజలకు చేరవేయ డంలో సోషల్ మీడియా ద్వారా తనదైన శైలిలో పిడికిటి గోపాల్ చౌదరి కార్యక్రమాలు విశ్వవ్యాప్తం చేశారు. వినాయకుడు అంటే విఘ్నాలు తొలగించే అధినాయకుడని ఆయన పూజలు అందు కొని, తీర్థ ప్రసాదాలు తీసుకున్న వారు భవిష్యత్తులో ఎలాంటి విఘ్నాలు ఉండకుండా చూస్తారని ప్రచారం చేశారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నిర్వహించే పలు సంస్కృ‌ఎతి కార్యక్రమాలను పిడికిటి గోపాల్ చౌదరి సమాజానికి అందించడంలో సక్సెస్ అయ్యారు.

## హైడ్రా కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన ప్రాథమిక మత్స్య సహకార సంఘం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రాథమిక మత్స్య సహకార సంఘం సబ్జమండి వారు హైడ్రా కమిషనర్ ప్రతినిధి నీ కలసి వినతి పత్రం అందజేశారు వారి సొసైటీ (రిజిస్టర్ నెంబరు 1-5/1975 బైలా ప్రకారం రాజేంద్రనగర్ పరిధిలో చెరువులు, కుంటలు మరియు ఉస్మాన్ సాగర్ (గండిపేట) చెరువుదిగువ నుండి మరియు హిమాయత్ సాగర్ చెరువు దిగువ నుండి పురానపూల్ వరకు చేపలు పట్టుటకు బైలా ప్రకారం ఉన్నవి. దీనిలో భాగంగా రాజేంద్రనగర్ అగ్రి బయో డైవర్సిటి పార్కులో ప్రేమావతిపేట్ పెద్ద చెరువు 110 ఎకరాలు ఉన్నది. ఈ చెరువును ప్రెస్టేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనివారు .కబ్జాచేసి మట్టి పోసి చదును చేస్తున్నారు. అట్టి చెరువును ప్లాట్లుగా మార్చి అక్రమంగా కొట్లాది రూపాయలు సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. చెరువును ఎవరికి తెలియకుండా రాతలు జెసిబిలతో చెరువు భూమిని చదను చేసి కబ్జా చేస్తున్నారు అని గత ప్రభుత్వా అధికారులతో తేది 01.11.2022 నుండి తేది04.09.2024 వరకు లెటర్ల ద్వారా తెలియజేసారు. గత ప్రభుత్వం చెరువు పూడిక తీయడానికి మిషన్ కాకతీయ పనికింద 37.10 లక్షలు మంజూరు చేశారు కానీ మట్టి ఎవరు తీసుకోవడం లేదు కావున చెరువు పూడిక తీయలేము. మీరు ఈ మట్టిని ఎవరైన తీసుకుంటే వాళ్ళతో మాట్లాడండి అప్పుడు పూడిక తీస్తాము అని చెప్పి వెళ్ళినారు. అప్పటి నుండి ఇప్పటివరకు అలాగే ఉన్నది మా సొసైటికి సంబంధించిన చెరువులు కుంటలు కబ్జా కాకుండా చూడాలి. అని హైడ్రా కమిషనర్ కి విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్ట లింగం, ఉపాధ్యక్షులు మంగలి పల్లి బాల నరసింహ, ప్రధాన కార్యదర్శి మురారి రాంబాబు, కోశాధికారి చెర్వ బాలు, మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు

## ఆమ్మవారి మండవం నిర్మాణానికి భూమి పూజ



మౌలాలి, మేజర్ న్యూస్ : దసరా పురస్కరించుకుని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాత మల్కాజిగిరిలో మహావీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అమ్మవారి మండపం నిర్మాణానికి శుక్రవారం నిర్వాహకులు, జీడి కుటుంబ సభ్యులు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి నిర్వాహకులు జీడీ. సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి యేటా మాదరిగానే ఈ సంవత్సరం కూడా మహావీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు జీడి. సుదర్శన్ గౌడ్, జీడి.బాలచందర్ గౌడ్, జీడి.సందీప్ గౌడ్, జీడి.పృ‌ఎథ్విరాజు గౌడ్, జీడి.నితన్ రాజ్ గౌడ్, జీడి. చరణ్ జిత్ గౌడ్, సోమలింగం గౌడ్, నవీనాచారి,రెబ్బకార్తీక్, టింకూ, చందు, వంశీ, చంటి, మణి, రవి తదితరులు పాల్గొన్నారు

## సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్ల జోనల్ కమిషనర్ ఎన్. రవికిరణ్ ఆస్తి పన్నుపై సమీక్ష




డిప్యూటీ సిటీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్‌లోని అన్ని డిసిలు, ఎఎంసిలతో ఆస్తి పన్నుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించి, 2023 సంవత్సరానికి సంబ ంధించి 1 ఏప్రిల్ 2023 నుండి 20 సెప్టెంబర్ 2023 వరకు ప్రాపర్టీ టాక్స్ గురించి రవికిరణ్ సమావేశం – డిప్యూటీ సిటి ఇన్చార్జ్ న్యూస్: సేకరణలను పర్యవేక్షించారు. సికింద్రాబాద్ జోన్‌లో 156 కోట్లు, ఖరైతాబాద్ జోన్‌లో ,,,,, 272 కోట్లు. ఈ సంవత్సరం సేకరణ 1 ఏప్రిల్ 2024 నుండి 20 సెప్టెంబర్ 202 వరకు రూ. సికింద్రాబాద్ జోన్లో 166 కోట్లు, ఖరైతాబాద్ జోన్లో 281 కోట్లు. 2024 సెప్టెంబర్ 30 నాటికి పన్ను వసూళ్లు పెంచాలని జోనల్ కమిషనర్ సంబం ధిత అధికారులందరినీ ఆదేశించారు. ఈ సమావేశానికి హాజరైన అధికారులు: ఖదీర్, డిసి-15, ఎ.మారుతి దివాకర్, డిసి-16, రాజు, డిసి-28, సుభాష్ రావు, డిసి-29, వి.సమ్మయ్య, డిసి-30, రజనీకాంత్ రెడ్డి, డిసి-17, వి. ప్రశాంతి, డిసి-18, నాగేశ్వర్, డిసి-12 విద్యాధర్, డిసి-14 ఖైరతాబాద్ మరియు సికింద్రాబాద్ జోన్లోని అన్ని ఏఎంసీలు పాల్గొన్నారు

## బడ్స్ అండ్ బ్లూమ్స్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడ్స్ అండ్ బ్లూమ్స్ ప్లే స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అపోలో ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో కొలెస్ట్రాల్ టెస్ట్, బిపి చెకప్, షుగర్ టెస్ట్, డెంటల్ కన్సల్టేషన్, ఐ చెకప్ (కంటి పరీక్ష) తదితర సేవలు అందించారు. సుమారు 120 మంది ఈ సేవలను వినియోగించుకున్నట్లు బడ్స్ అండ్ బ్లూమ్స్ స్కూల్ డైరెక్టర్ జి.శశిభూషణ్ తెలిపారు. శిబిరంలో స్కూల్ కరస్పాండెంట్ జి.శాంతిప్రియ, టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్తుకు అంతరాయం

11కేవీ వోల్వో ఫీడర్ లో ఉదయం 11-00 నుండి 11-30 వరకు సైనురాగ్ కాలనీ, కౌసల్య కాలనీ, రేణుకా యల్లమ్మ కాలనీ 11కేవీ జీపీఆర్ ఫీడర్ లో మధ్యాహ్నం 01-30 నుండి 02-00 వరకు జీపీఆర్ లేఔట్ ఐడీపీఎల్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని బాచుపల్లి ఏఈ బి. శాంత్కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రగతి నగర్ లో..... విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 10.00 నుండి 11.30 గంటల వరకు 33/11కేవీ అలీప్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ డాక్టర్ కాలనీ కేబుల్ ఫీడర్ లో మున్సిపల్ కార్యాలయ ప్రాంతం, 60 అడుగుల రహదారి ప్రాంతం, జూడియో మాల్ ప్రాంతం, 11.30 నుండి 01.00 గంటల వరకు 33/కేవీ అలీప్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ ప్రగతినగర్ ఫీడర్ లో ప్రగతి సెంట్రల్ స్కూల్ ప్రాంతం, మంకీ సర్కిల్ ప్రాంతం, ఎన్టీఆర్ పార్క్ ప్రాంతం, మధ్యాహ్నం 01.30 03.00 గంటల వరకు 33/కేవీ అలీప్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ ఆర్జీకే ఫీడర్ లో వాసవీ లేఅవుట్ ప్రాంతం, కొత్త విజేత సూపర్ మార్కెట్ ఏరియా, ఆర్జీకే రోడ్ ఏరియా, మధ్యాహ్నం 03.00 నుండి 04.30 గంటల వరకు 33/11కేవీ అలీప్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ మధురా నగర్ ఫీడర్ లో మోర్ సూపర్ మార్కెట్ ప్రాంతం, అంబా భవానీ హోటల్ ప్రాంతం, డాక్టర్స్ కాలనీ ప్రాంతం, ఉదయం 11:30 నుండి 12:00 గంటల వరకు 33/11కేవీ బౌరంపేట్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ జున్నమ్ ఫీడర్ లో సాయికృ‌ఎష్ణ కాలనీ ఏరియా, లహరి గ్రీన్ పార్క్ మొత్తం వైశాల్యం, ఇందిరమ్మ కాలనీ మొత్తం వైశాల్యం, మధ్యాహ్నం 01.30 నుండి 04.30 గంటల వరకు 33/11కేవీ అలీప్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ ప్రగతి ఇన్ఫ్రా ఫీడర్ లో ప్రగతి ఇన్ఫ్రా అపార్ట్మెంట్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య తెలిపారు.

# మతం ముసుగులో పోకిరీల అల్లరి చేష్టలు–ఊరేగింపు పేరుతో రోడ్లమీద హల్‌చల్

- ఊరేగింపు అనుమతుల జారీలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- మతాల ఊరేగింపుల్లో పోలీసుల అప్రమత్తం అంతంత మాత్రమే
- మతాల ఊరేగింపుల్లో టాస్క్‌ఫోర్స్–కేంద్ర అదనపు బలగాలను భారీగా పోలీసు బలగాలను మోహరించాలి
- పండుగల ఊరేంపుల్లో నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ తీసుకున్న చర్యలవల్ల సత్ఫలితాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు సందర్భంగా గురువారం సాయంత్రం జంట నగరంలోని చార్మినార్ వద్ద అగ్ని ప్రమాదం ఘటన,ఆఫ్జల్‌గంజ్,దారుషిఫా చౌరస్తా,చాదర్‌ఘాట్,మలక్‌పేట్,సుల్తాన్‌బజార్ చౌరస్తా,కాచిగూడ, అంబర్‌పేట్,చార్మినార్,మీరాలంమండి, లాల్‌దర్వాజా మోడ్ చౌరస్తా ,నాంపల్లి ,మల్లేపల్లి, సీతారాంబాగ్,మెహిదీపట్నం,గుడిమల్కాపూర్ చౌరస్తా,మురాద్‌నగర్,కార్వాన్ చౌరస్తా,పురానాపూల్ చౌరస్తా,గోషామహల్ నియోజకవర్గంలోని గోడేకిఖబర్ చౌరస్తా,ఆలస్కా చౌరస్తా,బోయిగూడ కమాన్ తదితర చౌరస్తా ప్రాంతాల్లో యువకులు అల్లరి చిల్లరగా నినాదాలు చేయడం,నడిరోడ్డుమీద ద్విచక్రవాహనాలను ఆపి,ట్రాఫిక్ జామ్‌కు పాల్పడడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదేవిధంగా కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ కమేళా బైపాస్ రోడ్డులో ఓ యువకుడు ఏకంగా యాక్టివా ద్విచక్రవాహనం ముందు టైర్‌ను పైకి ఏత్తి,ఒకే టైర్‌తో సర్కాస్ చేస్తూ గట్టీగా అల్లరి చేయడం,పటేల్ హోటల్ చౌరస్తావద్ద,రాంసింగ్‌పురా చౌరస్తావద్ద ట్రాఫిక్‌ను జాం చేయడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ఈ ఊరేగింపు వెంట పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంతో,మతం ముసుగులో పోకిరిగాళ్లు విచ్చలవిడిగా ప్రవర్తించారు. జుమ్మెరాత్‌బజార్ చౌరస్తానుంచి జీన్సిచౌరాహీకివెళ్లె ప్రధాన రోడ్డులో ఆకస్మాత్తుగా ఓ మతానికి చెందిన యువకులు నినాదాలు చేస్తూ రోడ్లమీదే బైఠాయించడం,గట్టీగా అల్లర్లు చేయడంతో స్థానికులకు,ఊరేగింపులో పాల్గొన్న యువకులమధ్య కాస్త గొడవ జరిగింది. సమాచారం అందుకున్న షాహినాయత్‌గంజ్,మంగళ్‌హాట్ పోలీసులు సకాలంలో రంగంలోకి దిగి,అల్లరి మూకల గుంపును చెల్లాచెదురంచేసి,పరిస్థితిని వెంటనే చక్కదిద్దారు. సకాలంలో సి.ఆర్.పి.బలగాలుకూడ రంగంలోకి దిగి,రాత్రంతా ఈ ప్రాంతంలో స్థానిక పోలీసులు,సి.ఆర్.పి. బలగాలు జాగరం చేశారు. వాస్తవానికి గత కొన్ని రోజులు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదంకోసం ప్రయత్నాలు చేయడం, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లీంలు క్యూ ఆర్.కోడ్‌తో తమ అభిప్రాయాలను వెళ్ళదీయడంవంటివి సంఘటనలు జంట నగరాల్లో కాస్త ఉద్రిక్తత పరిస్థితికి దారితీస్తున్నాయి. అంతేగాక ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న ఉద్రిక్తత సంఘటనలుకూడ పాతబస్తీవారిలో తీవ్ర ప్రభావితం చేయడంతో, అక్కడి కోపాన్ని తీర్చుకోడానికి మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును తమకు పావుగా వాడుకుని,నగరంలోని పలు రద్దీ చౌరస్తాల్లో యువకులు ద్విచక్ర వాహనాలమీద వెళ్ళుతూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించడమేగాక, గట్టీగా నినాదాలు చేయడం,రెచ్చగొట్టేవిధంగా నినాదాలు చేయడంవంటి సంఘటనలుకూడ చోటుచేసుకున్నాయి. ప్రధానంగా గణేష్ పండుగ,నిమజ్జనం,దుర్గామాత విగ్రహాల నిమజ్జనం,బోనాల ఉత్సవాల ఊరేగింపు,మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు పండుగలువస్తేచాలు నగర పోలీసులకు తీవ్ర టెన్షన్‌కు గురిచేస్తోంది. ఈ పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకోసం నగర పోలీస్ కమీషనర్లు ముందు జాగ్రత్త చర్యగా నెల రోజులముందునుంచే మత పెద్దలు,మండపాల నిర్వాహకులు,స్థానిక బస్తీ సంఘాల ప్రతినిధులు,దేవాలయ కమిటీ, మసీద్ కమిటీలు,పీస్ కమిటీ,మైత్రి కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి,వారి సహకారం తీసుకుంటారు. పోలీసుల సమక్షంలో జరిగిన సమావేశాల్లో అందరు తమవంతు పూర్తి సహకారం అందిస్తామంటూనే, మరికొందరు తమకేమిపట్టనట్లుగా వ్యవహారించి చేతులుదులుపుకోవడంవల్లనే, మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్తత వాతావరణంకు దారితీసింది.

అంతేగాక చార్మినార్‌వద్ద ఏకంగా అగ్నిప్రమాదంసైతం చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా గత ఏడాది జరిగిన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు మరింత ఘర్షణ వాతావరణంకు నెలకొనడమేగాక, విచ్చలవిడిగా రోడ్లమీద గట్టీగా నినాదాలు చేయడం,డి.జె.లనుంచి గట్టీగా శబ్దాలు రావడం,అడుగడుగునా చౌరస్తాల్లో ట్రాఫిక్ జామ్ చేయడం,విచ్చలవిడిగా రోడ్లమీద అల్లరి వేషాలు వేసి విన్యాసాలు చేయడం,దారిగుండా వెళ్ళె మహిళలను ఈవ్ టీజింగ్ చేయడం తదితర సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే గత ఏడాది బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలో ఉండడంతో నగర పోలీసులుకూడ అల్లరి మూకల ఆగడాలపై పెద్దగా స్పందించలేని పరిస్థితి నెలకుంది. అయితే, ఈసారిమాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, నగర పోలీస్ కమీషనర్‌గా ఆకస్మాత్తుగా సి.వి.ఆనంద్‌ను తిరిగి నగర పోలీస్ కమీషనర్‌గా నియమించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఎంతో చొరవ తీసుకోవడంతో,ఈసారి వినాయక నిమజ్జనం కార్యక్రమంకూడ ఏలాంటి ఘర్షణలకు దారితీయకుండా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పకడ్బందిగా చర్యలు తీసుకోవడంతో,గత ఏడాదిలాగా కాకుండా కాస్త ట్రాఫిక్ జామ్‌లకు నగర పోలీసులు,అదనపు కేంద్ర బలగాలు తగిన అడ్డుకట్ట వేశారు. వాస్తవానికి ఏవరైతే ఊరేగింపును చేపడతారో,వారివద్దనుంచి స్థానిక పోలీసులు లిఖిత పూర్వకంగా ఊరేగింపువెళ్ళె రూట్ మ్యాప్‌ను తీసుకోవాలి,అలా కాకుండా పోలీసులుకూడ ఊరేగింపును వీరంతా ప్రశాంతంగానే కొనసాగిస్తారనే భరోసా పెట్టుకోవడంవల్లనే,మతం ముసుగులోఉన్న అల్లరిమూకలు రోడ్లమీద ఇష్టారాజ్యంగా వ్యవహరించి,వాహనదారులను,రోడ్లను స్తంభించి,విచ్చలవిడిగా,రెచ్చగొట్టేవిధంగా నినాదాలు చేయడంవల్ల నగరంలో ఉద్రిక్తత వాతావరణంకు దారితీస్తున్నాయి. ఇకనుంచి నగర పోలీసులు కుల,మతాలకు అతీతంగా ఏవరైనా సరే ఊరేగింపు కార్యక్రమాన్ని చేపడుతున్న వారి పూర్తి వివరాలు,ఊరేగింపు ఏ ఏ మార్గాల్లో వెళ్ళుతారో,వాటికి సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు సేకరించడమేగాక,ఊరేగింపువెంట అదనపు పోలీసు బలగాలుకూడ బందోబస్తులో పాల్గొంటే, ఉద్రిక్తత వాతావరణంకు అడ్డుకట్ట వేసేందుకు ఎంతో వీలుకలుగుతుంది. ఏందుకంటే, ఊరేగింపువెంట పూర్తి స్థాయిలో పోలీసు బలగాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంవల్లనే,అటు అల్లరిగుంపు,వాహనాదారుల,స్థానిక బస్తీల్లో,చౌరస్తాల్లో ఘర్షణలకు దారితీయడమేగాక,మత ఉద్రిక్తత వాతావరణంకు దారితీస్తాయి. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఎంతో ముందు జాగ్రత్త చర్యగా గట్టీ బందోబస్తును ఏర్పాటు చేసినప్పటికి, కొంత మంది మతం ముసుగులో దాగిఉన్న అల్లరిమూకలు సృష్టించిన అల్లర్లవల్ల భాగ్యనగరానికే మాయనిమచ్చను తీసుకువచ్చింది. గొడవలు జరిగినప్పుడు అదనపు బలగాలను రంగంలోకి దింపడంవల్ల పెద్దగా ప్రయోజనం కలుగదని, చేతులు కాలకముందే ఆకులు పట్టుకుంటే,నగరమంతా ప్రశాంతం వాతావరణం నెలకొంటుంది. హైదరాబాద్ నగరం అంటే మినీ భారత్‌గా భాసిల్లుతున్న నగరం. ఇలాంటి నగరంలో మతాల పేరుతో కొందరు అల్లరిమూకలవల్ల నగర ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇకనుంచి నగర పోలీసు కమీషనర్ మతాలకు సంబంధించిన ఊరేగింపును ఓ సవాల్ తీసుకుని, ఊరేగింపులో స్థానిక పోలీసులనే కాకుండా, నగర టాస్క్‌ఫోర్స్,కేంద్ర అదనపు బలగాలు, షీ టీమ్‌లను రంగంలోకి దింపితే,నగరంలో ఏలాంటి ఉద్రికత్త వాతావరణంగాని, ఏలాంటి ఘర్షణలు చోటుచేసుకోవని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.



# టీఎస్ఎఫ్ గ్రూప్ సమగ్ర ఉత్పత్తుల ప్రదర్శన

**- బ్రేకులు, యాక్సిల్స్, వీల్స్‌తో సహా.. - హన్నోవర్ 'ఐఏఏ 24' ప్రదర్శన**



హైదరాబాద్, మేజర్ న్యూస్ భారత్‌లో అతిపెద్ద ఆటోమోటివ్ గ్రూప్‌లలో ఒకటైన టీవీఎస్ గ్రూప్ వారసత్వాన్ని పొందిన టీఎస్ఎఫ్ గ్రూప్ ప్రధానంగా గ్లోబల్ ట్రైలర్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుంది. బ్రేకులు, యాక్సిల్స్, వీల్స్‌తో సహా సమగ్ర ఉత్పత్తులను జర్మనీలోని హన్నోవర్‌లో నిర్వహిస్తున్న 'ఐఏఏ 2024' లో ప్రదర్శిస్తుంది. అరవై సంవత్సరాల పైగా గ్లోబల్ ఓఈఎంలకు ప్రఖ్యాత టైర్–1 సరఫరాదారుగా ఉన్నారు. డిజైన్, డెవలప్‌మెంట్, ప్రపంచ స్థాయి నాణ్యత, ధర, వినియోగదారుల సంతృప్తిపై దృష్టి సారిస్తుంది. ఈ ఐఏఏ ట్రాన్స్‌పోర్టేషన్ '24లో బ్రేక్స్ ఇండియా తన 22.5 అంగుళాల లైట్ వెయిట్ మోనోబ్లాక్ సింగిల్ పిస్టన్ ఎయిర్ డిస్క్ బ్రేక్‌ను ప్రదర్శిస్తుంది. ఇది ట్రక్, బస్సు, ట్రైలర్ అప్లికేషన్‌లను అందించడానికి రూపొందించబడింది. గ్లోబల్ స్టాండర్డ్స్‌తో కలదు. ఈ ఉత్పత్తి వాణిజ్య వాహనాల విభాగంలో బెంచ్ మార్క్‌గా ఉంటుందని భావిస్తున్నారు. పూర్తి న్యూమాటిక్ బ్రేకింగ్ సిస్టమ్‌తో సహా తేలిక పాటి వాణిజ్య, భారీ వాణిజ్య వాహనాల కోసం విస్తృత శ్రేణి బ్రేకింగ్ సొల్యూషన్స్ కూడా ఈ ప్రదర్శనలో ఉన్నాయి.

ఈ సందర్భంగా బ్రేక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరామ్ విజి మాట్లాడుతూ బ్రేక్స్ ఇండియా అతిపెద్ద బ్రేకింగ్ సిస్టమ్ సరఫరాదారులలో ఒకటన్నారు. మా ఉత్పత్తులలో బ్రేక్‌లు, పూర్తి ఎయిర్ సిస్టమ్‌లు, వాణిజ్య వాహనాల కోసం హైడ్రాలిక్ సిస్టమ్‌లు ఉన్నాయన్నారు. మా ప్రత్యేకమైన సింగిల్ పిస్టన్ ఎయిర్ డిస్క్ బ్రేక్‌ను ప్రదర్శించడం గర్వంగా ఉందన్నారు. ఇది మిలియన్ కిలోమీటర్లకు పైగా పరీక్షించబడిందని తెలిపారు. మా డిజైన్ బృందం మెరుగైన దృఢత్వం, మన్నికతో మార్కెట్లో తేలికైన డిజైన్‌ను రూపొందించిందని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయ కస్టమర్లకు సేవలందిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఓఈఎంలకు, ట్రైలర్ తయారీదారులకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. యాక్సిల్స్ ఇండియా 9టీ, 12టీ అధిక శక్తితో.. హబ్ నుంచి హబ్ వరకు పూర్తి సన్నాహాలతో, ఎయిర్ సస్పెన్షన్‌తో అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ యాక్సిల్స్ డిస్క్, డ్రమ్ బ్రేకుల రెండింటికి అనువైనవన్నారు.

ఈ సందర్భంగా వీల్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, యాక్సిస్ ఇండియా డైరెక్టర్ శ్రీవత్స రామ్ (టీఎస్ఎఫ్ గ్రూప్ కంపెనీల సభ్యులు) మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా వీల్స్ ఇండియా, యాక్సిస్ ఇండియాలు కస్టమర్‌కు మొదటి స్థానం ఇవ్వడంపై దృష్టి సారించాయన్నారు. నాణ్యతలో ఒక బెంచ్‌మార్క్‌గా ఉండాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. మా కస్టమర్ల అవసరాలను తీర్చడమే లక్ష్యమన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి బృందంతో అత్యుత్తమ ఆవిష్కరణలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్ వీల్స్ ఇండియా డైమండ్ కట్ కాస్ట్ అల్లాయ్ వీల్, పౌడర్ బ్లాక్ ఫోర్జ్డ్ అల్లాయ్ వీల్, లైట్ వెయిట్ స్టీల్ వీల్‌లను వాణిజ్య వాహనాల విభాగంలో ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు. తక్కువ బెడ్ ట్రైలర్, ఈవీ బస్, ట్రక్ అప్లికేషన్‌లకు అనువైనదన్నారు. యూరోపియన్ మార్కెట్ ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామన్నారు.

టీఎస్ఎఫ్ గ్రూప్ గురించి

టీఎస్ఎఫ్ ఆటోమోటివ్, ఆర్థిక సేవల రంగాలలో విస్తరించి ఉన్నాయి. టీఎస్ఎఫ్ ద్వారా ప్రమోట్ చేయబడిన కంపెనీలు ఆ3.2 బిలియన్ల పైగా ఆదాయాన్ని కలిగి ఉన్నాయి. 42,000 ఉద్యోగులు, 1,200 శాఖలు, 36 కర్మాగారాలు కలవు.

ఆటోమోటివ్ పరిశ్రమలో టీఎస్ఎఫ్ సమూహం విడిభాగాల తయారీ, పంపిణీ, వాహన డీలర్‌షిప్, వెహికల్ ఫైనాన్సింగ్ వంటి విభాగాలలో పని చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లకు సేవలు అందిస్తుంది. అధిక నాణ్యత గల డిజైన్ లీడ్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు ప్రసిద్ధి చెందింది. టీఎస్ఎఫ్ గ్రూప్ కంపెనీలు తమ సెగ్మెంట్‌లలో మార్కెట్ లీడర్‌గా ఉన్నాయి. వీటిలో బ్రేక్స్ ఇండియా, వీల్స్ ఇండియా, యాక్సిల్స్ ఇండియా, టర్బో ఎనర్జీ, ఐఎంపీఏఎల్, మద్రాస్ ఆటో సర్వీస్, సుందరం మోటార్స్ ఉన్నాయి.

ఆర్థిక సేవలలో టీఎస్ఎఫ్ గ్రూప్ సుందరం ఫైనాన్స్ (స్థాపన 1954)ను జరిగింది. ఇది ఆటోమోటివ్ లెండింగ్, జనరల్ ఇన్సూరెన్స్, హౌసింగ్ లోన్‌లు, అసెట్ మేనేజ్‌మెంట్‌లో ఆసక్తితో ఎన్బీఎఫ్సీ సెక్టార్‌లో అత్యంత గౌరవనీయమైన పేర్లలో ఒకటి. ఆర్థిక సేవల వ్యాపారంలో ఆ5 బిలియన్ల కంటే ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. ఆ6 బిలియన్ల ఆస్తులు నిర్వహించబడుతున్నాయి.




# స్వచ్ఛత హి సేవ, అవగాహన విద్యార్థులకు ఎంతో అవసరం

కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 20): విద్యార్థులకు స్వచ్ఛత హి సేవ గురించి అవగాహన ఎంతో అవసరమని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తేదీ నుండి ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు లో భాగంగా శుక్రవారం మండలంలోని కేశంపేట, వేముల్ నర్వ, సంతాపూర్, కొనయిపల్లి , మరియు కొత్తపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛత మీద వ్యాసరచన, మరియు చిత్రలేఖనం ,పోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభా, పాటలను ప్రదర్శించారు. మరియు వేముల్ నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతి ప్రధాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ మనోహర్ , ఎంపీఓ కిష్టయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, చంద్రశేఖర్, విద్యార్థులు పంచాయితీ కార్యదర్శి, జగన్, పలు పాఠశాలలలో విద్యార్థులు పాల్గొన్నారు. కేశంపేట గ్రామంలో స్వచ్ఛత హి సేవ సెల్ఫీ పాయింటు ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో డ్రైడే పాటించడం జరిపించామని ఎంపీడీవో తెలిపారు.

# 65 వేలు పలికిన సాగర్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ వారి గణనాధుడి లడ్డూ

- గణనాధుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల చివరి రోజు జరిగిన స్వామి వారి లడ్డూల వేలం పాటలో మొదటి లడ్డూను 65 వేల రూపాయలకు దొంతమ్ శ్రీనాద్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డూను 62 వేల రూపాయలకు అనుముల శ్రీనాద్‌రెడ్డి దక్కించుకున్నారు. 3వ లడ్డూను 52 116 వేల రూపాయలకు గాదె సాయి రాహుల్, 4 వ లడ్డూను గంగాపురం యాదయ్య 23 వేల రూపాయలకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ నవరాత్రులు విశేష పూజలందుకున్న గణనాధుడి లడ్డూను దక్కించుకున్న భక్తులకు ఆభగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వార్యాలు అందజేయాలని ఆకాంక్షించారు. స్వామి వారి ఆశార్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, సలహాదారులు బొడ్డుపల్లి మదన్, కనపర్తి లక్ష్మన్, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, ప్రధాన కార్యదర్శి కె. కిరణ్‌చారి, కోశాధికారి అమరేశ్వర్, వర్కింగ్ ప్రసిడెంట్ టి. సాయిరాజ్, సంతోష్‌రెడ్డి, రమలక్ష్మణ్, ఆమని, వెంకటలక్ష్మి, స్వప్న, అరుణ, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరంగేట్రం



నూపుర కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు ఉదయ్‌రేణుకల కుమార్తె నూపుర కూచిపూడి రంగప్రవేశం రవీంద్రభారతిలో సమ్మోహనంగా సాగింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కే.సంతోశ్‌రెడ్డి,దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరై నూపురను అభినందించారు.
**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## సావిత్రీ క్లాసిక్స్



సావిత్రీక్లాసిక్స్ పుస్తకాన్ని సంజయ్‌కిషోర్ రచించారు. మహానటి సావిత్రి కూతరు విజయచాముండేశ్వరి రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హాజరై పలువురు సినీ ప్రముఖులకు పుస్తకాన్ని అందించి సత్కరించారు. ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ హాజరై సావిత్రి సినిమాలపై పుస్తకం రావడాన్ని అభినందించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్

# కిమ్స్‌లో 300 ఫుల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతం

## ఆరుగురు ఆర్థోపెడిక్ సర్జన్లకు శిక్షణ, ఫెలోషిప్‌లు



హైదరాబాద్,మేజర్ న్యూస్: కొండాపూర్లోని కిమ్స్ ఆస్పత్రిలోని అడ్వాన్స్డ్ రోబోటిక్ సెంటర్ (ఏఆర్సీ)లో విజయవంతంగా 300 ఫుల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తిచేశారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలో మొట్టమొదటి సారిగా ఏర్పాటుచేసిన ఈ ఏఆర్సీలో శస్త్రచికిత్సల ద్వారా రోగులకు సత్ఫలితాలు రావడం, తక్కువ సమయంలో కోలుకోవడంలో సరికొత్త ప్రమాణాల ను నెలకొల్పినట్లయింది. కొరియాకు చెందిన అత్యాధునిక క్యువిస్ జాయింట్ రోబోటిక్ సిస్టమ్ సాయంతో మోకాలి ఆస్టియోఆర్థరైటిస్ లాంటి సమస్యలతో ఇబ్బందిపడే రోగులకు అద్భుతంగా శస్త్రచికిత్స చేయడానికి వీలుంటుంది. హైదరాబాద్ లో ఫస్ట్ ఫుల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టమ్ కావడం విశేషం. కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కర్రావు, సీఈఓ డాక్టర్ అభినయ్ బొల్లినేని దూరదృష్టితోనే ఇన్ని విజయాలు సాధ్యమైనట్లు కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ అన్నే సాయిలక్ష్మణ్ తెలిపారు. మరింత ఉన్నత ప్రమాణాలు: డాక్టర్ భాస్కర్రావు అందుబాటులో ఉన్న అత్యుత్తమ టెక్నాలజీ సాయంతో రోగులకు అత్యున్నత స్థాయి వైద్యం అందించాలన్నదే ఎప్పుడూ మా లక్ష్యం. ఇలా 300 రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సలు చేయడం మా బృందం నైపుణ్యం, నిబద్ధతలకు ప్రతిరూపం. మరిన్ని మైలురాళ్లు దాటుతూ,ఆర్థోపెడిక్ చికిత్స లలో మరిన్ని ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతామని మాట ఇస్తున్నానని డాక్టర్ బొల్లినేని భాస్కర్రావు అన్నారు. వైద్యులకు ఫెలోషిప్లు : దేశంలోనే తొలిసారిగా వైద్యులు, టెక్నీషియన్లు, నర్సుల కోసం ఇక్కడ ఒక ఫెలోషిప్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి కిమ్స్ ఆస్పత్రికి వచ్చే వైద్యులు రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సల్లో కొత్త విధానాలు నేర్చుకుని, తమ తమ ప్రాంతాల్లోనూ అమలుచేయడానికి దీనివల్ల వీలుకలుగుతుంది. తొలిబ్యాచ్ లో ఆరుగురు వైద్యులు ఈ ఆరు నెలల ఫెలోషిప్ పూర్తిచేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినం దుకు ఎంతో గర్వంగా ఉంది అని డాక్టర్ సాయి లక్ష్మణ్ చెప్పారు




## సినీగీతం



పల్లెర్ల రమేశ్ రచించిన సినీగీతం ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో రమశ్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు.
–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## నోరూరించే రుచులు.. ఉపాధి ఘుమఘుమలు



కొంపల్లి మేజర్ న్యూస్. ప్రజలకు నోరూరించే రుచులతో నాణ్యమైన వంటకాలు అందిస్తూ, యువత ఉపాధి పొందుతూ మరి కొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శైనీస్ కిచెన్స్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథగా పాల్గొన్నారు.



# కేసీఆర్ బస్తీలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుక

## హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ సమీపంలోని కేసీఆర్ బస్తీలో శుక్రవారం రాత్ర మిలాద్ ఉన్ నబీ వేడుకను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాము హిక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ పఠనం చేశారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు వినిపించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ తదితరులు హజరై ముస్లిం సోదరు లకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇస్లాం మత స్థాపకులు మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించే అతి పవిత్ర మైన పండుగ మిలాద్ ఉన్ నబీ అన్నారు. ఈ వేడుకను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వామ్మో ! ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్...




- అటు సి.బి.ఐ.-ఇటు ఈ.డి. అధికారుల చక్రబంధంలో ఇరుక్కున్న సందీప్ ఘోష్
- ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిని సెక్స్-డ్రగ్స్-మానవ అవయవాల రవాణాకు అడ్డాగా మార్చిన సందీప్ ఘోష్
- మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినుల జీవితాలతో చెలగాటం ఆడిన సందీప్ ఘోష్
- సి.ఎం. మమత బెనర్జీ అండదండలతో మెడికల్ కాలేజీలో మాజీ ప్రిన్సిపాల్ చీకటి వ్యాపార లావాదేవీలు
- ఆందోళన చేపడుతున్న జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చడంలో మమతా బెనర్జీ దాగుడుమూతలు
- కోల్‌కత్తా నూతన సిటీ పోలీస్ కమీషనర్ మనోజ్ శర్మ నియామకంపట్ల సర్వత్ర నిరసనలు
- నేటినుంచి తాత్కలికంగా ధర్నాను విరమించి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్దమైన జూనియర్ డాక్టర్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కోల్‌కత్తా మహానగరంలో ఎంతో పేరుగాంచిన ఆర్.జి.కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అండ్ ఆసుపత్రిలో దేశానికి స్వాతంత్ర్యం రాకముందు స్వాతంత్ర్య సమరయోధులు సరిగ్గా ఆగస్టు,9వ తేదినే దేశ మంతటా "క్విట్ ఇండియా" ఉధ్యమాన్ని లేవనెత్తిన రోజునే కోల్‌కత్తా మహా నగరంలోగల ఆగస్టు నెల,9వ తేది రోజునే అభయ అనే ఓ 31 ఏళ్ళ ట్రైనీ మహిళా జూనియర్ డాక్టర్‌పై జరిగిన "రేప్ అండ్ మర్డర్ "కేసు సంఘటన యావత్తు దేశంలోనే తీవ్ర సంచలనంను సృష్టించింది. ఈ ఘటనతో యావత్తు దేశ ప్రజలు ఎంతో ఉలిక్కిపడ్డారు. ఆర్.జి.కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఓ ట్రైనీ జూనియర్ డాక్టర్ అతి ఘోరాతి ఘోరంగా అత్యా-హత్యాచారానికి గురిఅయి 42 రోజులు గడిచినప్పటికి,అభయను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్న మృతురాలి తల్లిదండ్రులకు, నిరసనకారులకు నేటికి పూర్తి స్థాయిలో న్యాయం జరుగకపోవడం ఎంతో శోచనీయం. సాక్షాత్తూ సుప్రీంకోర్టుసైతం స్పందించి, అభయ కేసును సుమోటోగా స్వీకరించడంతో ఈ కేసును సి.బి.ఐ. లోతుగా ధర్యాప్తుకు శ్రీకారంచుట్టింది. ఆసుపత్రిలో జరిగిన అభయ హత్య ఘటనకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలను ఓ పథకం ప్రకారమే,కళాశాల ప్రిన్సిపాల్ హోదాలో ఉన్న సందీప్ ఘోష్ హత్య ఘటనకు సంబంధించిన సాక్ష్యాధారాలు పోలీసులకు లభించకుండ,ముందు జాగ్రత్త చర్యగా,సెమినార్ పరిసరాలు,కళాశాల పరిసరాల్లో ఏర్పాటు చేసిన సి.సి.టి.వి.లను మాజీ ప్రిన్సిపాల్ పంపిన గూండాలతో విధ్వంసం చేయడంవల్లనే,బాధిత కుటుంబానికి సకాలంలో న్యాయం చేకూర్చలేని పరిస్థితిని సి.బి.ఐ. ఏదుర్కొంటుంది. అభయను హత్య చేసిన మరుసటి రోజున నాటకీయ ఫక్కిలో పోలీస్ ఇన్‌ఫార్మర్ అయిన సంజయ్ రాయ్ ఎంతో ధైర్యంగా అభయను తాను హత్య చేసినట్లు పోలీసులముందు నేరాన్ని ఒప్పుకోవడంతో అంతా కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అభయ తల్లిదండ్రులు తమ బిడ్డ మరణంపై అనుమానాలు ఉండడం,తమకు తగిన న్యాయం లభించదనే ఉద్దేశ్యంతో బాధిత కుటుంబీకులు నేరుగా హైకోర్టును ఆశ్రయించడంతో,హైకోర్టు వెంటనే స్పందించి,ఈకేసును నేరుగా సి.బి.ఐ.కి అప్పగించింది. దీంతో రంగంలోకి దిగిన సి.బి.ఐ. అధికారులు,ఈ కేసును ఏంతో సీరియస్‌గా తీసుకుని విచారిస్తుండగా, "తీగ లాగితే డొంకంతా కదిలినట్లు" అనే చందంలా మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు సంబంధించి ఏన్నో అక్రమాలు, ఆరాచకాలు,ధౌర్జన్యాలు ఒక్కోక్కటిగా బయటికి రావడం ప్రారంభం అయింది. మాజీ ప్రిన్సిపాల్‌కు సంబంధించిన పలు విషయాలు బయటికి వస్తుంటే,సి.బి.ఐ. అధికారులకే దిమ్మ తిరిగిపోయింది. మెడికల్ కాలేజీలో అభయ అత్యాహత్యచారం కేసుతోపాటు ఇంకా బయటికి రాని ఎన్నో రహస్య కార్యకలాపాలకు సంబంధించిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాలు ఒక్కోక్కటికి బయటికి వస్తుంటే, సి.బి.ఐ. అధికారులకు,అసలు ఇది మెడికల్ కాలేజీయేనా!అనే సందేహం వారికి కలిగింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏమిటి....డ్రగ్స్,సెక్స్ రాకెట్,మానవ అవయవాల రవాణా,వైద్య విద్యార్థులపై లైంగిక వేధింపులు,హత్య కేసులను ఆత్మహత్యగా చిత్రీకరించడంవ ంటి ఎన్నో కేసులను సి.బి.ఐ. తమ ధర్యాప్తు విచారణలో పసిగట్టింది. వామ్మో! ఈ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ మామూలోడు కాదు సుమా.... అత్యంత కామాంధుడు,కీచకుడు,కరుడు గట్టిన నేరస్థుడనే భావన సి.బి.ఐ. అధికారుల్లో కలిగింది. అందుకే అభయ అత్యా-హత్యాచారం కేసును సి.బి.ఐ. లోతుగా తన ధర్యాప్తు విచారణను చేపట్టింది. సందీప్ ఘోష్ చేస్తున్న సంఘ వ్యతిరేక,అసాంఘిక కార్యక్రమాలు,చీకటి వ్యాపారాలు,వైద్య విద్యార్థులపై లైంగిక వేధింపుల వెనుక అధికార పార్టీకి చెందిన వారిలో ఏవరెవరి హస్తం ఉందో నిగ్గు తేల్చే విషయంలో సి.బి.ఐ. బృందం పూర్తి దృష్టిని కేంద్రీకరించింది. ఇప్పటికే యావత్తు భారతదేశం సందీప్ ఘోష్‌లాంటి వ్యక్తిని నడి రోడ్డున అర్థ నగ్నంగా ఊరేగించి,ప్రజల చేతుల్లోనే చంపి వేయాలంటూ పెద్ద ఏత్తున ప్రజలు,వైద్య




విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అభయ అనే ట్రైనీ జూనియర్ డాక్టర్‌ను అత్యంత హేయంగా, అత్యా-హత్యచారం చేసి,కన్న తల్లిదండ్రుల కలలను నీరుగార్చి,కన్నీటి శోకానికి గురిఅయ్యేలా,జీవితాంతం అభయ తల్లిదండ్రులు మధనపడేవిధంగా సందీప్ ఘోష్ ఇలాంటి ఘతుకానికి ఒడిగట్టాడనే ఆరోపణలు దేశమంతటా మారుమ్రోగాయి. అభయ హత్యకు సంబంధించి న్యాయంకోసం పోరాడుతున్న వారిమీద రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం అక్రమ కేసులు బనాయించడం, వారిని బెదిరింపులకు పాల్పడడంవంటి చర్యలకు దిగుతున్నప్పటికి, ఆందోళనకారులు,నిరసనకారులుమాత్రం "పోలీసు లాఠీఛార్జికిగాని,టయర్ గ్యాస్,వాటర్ కెనన్,బాష్పావాయి ప్రయోగానికి,రబ్బర్ బుల్లెట్ల వర్షాన్నిసైతం లేక్క చేయకుండా అభయ రేప్ అండ్ మర్డర్ కేసులో దోషులకు వెంటనే ఉరి తీయాలంటూ సుమారు లక్ష మందివరకు ఒక్కసారిగా రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించి, మమత బెనర్జీ ప్రభుత్వంమీద తమ ఆక్రోశాన్ని వెళ్ళగ్రక్కారు. టి.ఎం.సి. ప్రభుత్వం బెదిరింపులకు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వంతో నేటివరకు యుద్ధం చేస్తున్నారు. జూనియర్ డాక్టర్లు,వైద్య విద్యార్థులు చేపట్టిన నిరసన ఆందోళనకు మొదట బి.జె.పి. పార్టీ నేతలు వెంటనే స్పందించి, వైద్య విద్యార్థులు చేపట్టిన నిరసన ధర్నా,ఆందోళనకు పూర్తి మద్దతుగా నిలవడమేగాక,వారితోకల్సి ఆందోళనలకు,నిరసనలకు దిగారు. ఆతర్వాత కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీ, ఛాత్ర సమాజ్, రామకృష్ణ మఠంవారుసైతం అభయ ఘటనపై మానవతాధృక్పథంతో స్పందించి, ఏకంగా సి.ఎం. మమత బెనర్జీని,ప్రత్యేకంగా సి.ఎం. పదవికి రాజీనామా చేయాలంటూ రాష్ట్ర మంతటా పెద్ద ఏత్తున నిరసనలు,ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆర్.జి.కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీని మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ వంటి నీచుడికి, సి.ఎం. మమత బెనర్జీ అండతోపాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డి.ఎం.ఈ.,డి.హెచ్.ఎస్.,కోల్‌కత్తా నగర పోలీస్ కమీషనర్,జిల్లా కలెక్టర్, డి.సి.పి.,ఏ.సి.పి.,స్థానిక ఎస్.హెచ్.ఓ.లను పూర్తిగా మచ్చిక చేసుకుని,మెడికల్ కాలేజీని "చీకటి వ్యాపారాలకు "అడ్డాగా మార్చుకుని,కాలేజీలో ఓ కామాంధుడుగా,కీచకుడిగా వ్యవహారిస్తూ,అన్ని రకాల రాజభోగాలను అనుభవించిన మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను అభయ రేప్ అండ్ మర్డర్ కేసులో సి.బి.ఐ. అతన్ని అరెస్టుచేసి,తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. అదేవిధంగా ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీ పరిధిలోకి వచ్చే తాలా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. అభిజీత్ మండల్‌నుసైతం సి.బి.ఐ. అదుపులోకి తీసుకుని విచారిస్తుంది. మొత్తానికి అభయ అత్యహత్యచారం కేసులో మాజీ ప్రిన్సిపాల్‌తోపాటు మరో ఏడుగురు బడా నేతలుకల్సి అభయపై గ్యాంగ్‌రేప్ జరిపి,అతి దారుణంగా హత్యచేసి,అభయ మరణాన్ని సుసైడ్ కేసుగా మాజీ ప్రిన్సిపాల్ మార్చేందుకు చేసిన కుట్రలను,సి.బి.ఐ. రంగంలోకి దిగి, అభయ హత్య కేసులో చోటుచేసుకున్న సంఘటనను లోతుగా ధర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా సి.ఎం. మమత బెనర్జీమాత్రం,తనను ఏదిరించిన వారి అంతు చూసేందుకే,నాటకీయ ఫక్కీలో కోల్‌కత్తా నగర పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వినీత్ గోయల్‌ను మార్చి,జూనియర్ డాక్టర్ల ఆందోళనను విరమింపజేసి,వారి డిమాండ్‌ను తీర్చేందుకు తాత్కలకంగా నూతన నగర పోలీస కమీషనర్‌గా మనోజ్‌కుమార్ శర్మను నియమించినప్పటికి, జూనియర్ డాక్టర్లలో,వైద్య విద్యార్థుల్లో మరింత భయాందోళనలు నెలకున్నాయి. తన ప్రతిష్టను కాపాడుకునేందుకు సి.ఎం. మమత బెనర్జీ,కరుడుగట్టిన ఐ.పి.ఎస్. అధికారిని కోల్‌కత్తా నగర పోలీస్ కమీషనర్‌గా నియమించి,నిరసనకారులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు సరికొత్త పన్నాగంను పన్నిందంటూ అటు జూనియర్ డాక్టర్లు,వైద్య విద్యార్థులు,వివిధ పార్టీల నేతలు,ఛాత్ర సమాజ్,నిరసనకారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అభయ అత్య హత్యచార ఘటనకు ప్రధాన సూత్రధారి,పాత్రధారి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ కాగా, ఇతన్ని వెనుకనుంచి కాపాడుతుండడంలో సి.ఎం. మమత బెనర్జీ హస్తం ఉందంటూ బెంగాల్ రాష్ట్రంతోపాటు యావత్తు దేశమంతటా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారం చేతిలో ఉందనే మదంతో సి.ఎం. మమత బెనర్జీ తాను చెప్పిందే వేదమంటూ,ఓ నియంతలా,ఓ శాడిస్టుగా వ్యవహారిస్తూ,తనను ఏ శక్తులు అడ్డుకోలేరంటూ గుండె ధైర్యంతో మాటల గారడిలు చేస్తూ ,ఇంకా బెంగాల్ ప్రజలను నయవంచనకు గురిచేస్తోంది. అయితే



నేడు బెంగాల్ ప్రజల్లో సి.ఎం. మమతా బెనర్జీమీద రోజు రోజుకు విశ్వాసం తగ్గిపోతూ వస్తోంది. సి.ఎం. మమత బెనర్జీ రాజకీయ ఘట్టం, కేవలం ఓ మహిళా ట్రైనీ జూనియర్ డాక్టర్ చేతిలో ముగిసేదిశగా నేటి పరిస్థితులు కనబడుతున్నాయి. ఇదిలా ఉండగా ఇప్పటికే టి.ఎం.సి. పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జవహర్ సర్కార్‌తోపాటు ఇదే పార్టీకి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులుసైతం మమత బెనర్జీ వ్యవహారిస్తున్న తీరునుసైతం విమర్శిస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ కుప్పకూలిపోయింది. అధికారం చేతిలో ఉందనే ధీమాతో ఆ పార్టీకి చెందిన మంత్రులు,ప్రజాప్రతినిధులు,పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తూ సామాన్య ప్రజలను,మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించడమేగాక, వారిపై లైంగిక దాడులకు దిగుతున్నారంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు సోషల్ మీడియాలో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోస్తున్నారు. అయినప్పటికి,మమతా బెనర్జీమాత్రం తనకేమి పట్టనట్లుగా వ్యవహారిస్తూ,అభయ ఘటన కేసులో ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్ల,వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పూర్తి స్థాయిలో తీర్చడంలో సి.ఎం. మమత బెనర్జీ దాగుడు మూతల రాజకీయాలు ఆడుతుండడంతో,మమత బెనర్జీ మాటలను నిరసనకారులు ఏమాత్రం నమ్మడంలేదు. దీన్ని బట్టిచూస్తే, మమత బెనర్జీమీద రాష్ట్ర ప్రజల్లో ఏంతమేరకు వ్యతిరేకత నెలకొందో అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి అభయ రేప్ అండ్ మర్డర్ కేసు ఘటనతో "ఆడకత్తెరలో పోకచెక్కవలే" అనే చందంగా సి.ఎం. మమత బెనర్జీ,తన సి.ఎం. పదవిని కోల్పోయే పరిస్థితి నెలకుంది. ఇది అక్షరాల సి.ఎం. మమత బెనర్జీ " తాను త్రవ్విన గుంతలో తానే పడ్డట్లు " అనే చందంగా మారింది. అభయ రేప్ అండ్ మర్డర్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నందున,ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రత్యేకంగా సి.బి.ఐ.ని లోతుగా ధర్యాప్తు చేసి,అసలైన దోషుల వివరాలను నిగ్గు తేల్చాలని సి.బి.ఐ.ని ఆదేశించిన విషయం ప్రజలందరికి తెలిసిందే. మొత్తానికి అభయ రేప్ అండ్ మర్డర్ కేసుకు సంబంధించి అసలైన దోషులకు ఏలాంటి శిక్ష పడతాయో యావత్తు దేశ ప్రజలందరు ఉత్కంఠంతో ఏదురుచూస్తున్నారు.

